




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 5 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 11 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## మోడీ సాయం తెస్తారా ?


### ఎన్డీయే నుంచి తప్పుకుంటారా ?

### చంద్రబాబుకు షర్మిల డిమాండ్..!



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**
విజయవాడ వరద బాధితులకు కేంద్రం నుంచి సాయం తెస్తారా లేక ఎన్డీయే నుంచి తప్పుకుంటారా అని సీఎం చంద్రబాబును పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. విజయవాడ పాత రాజరాజేశ్వరి **మిగతా 2లో..**

## పాగా ఎవరిది !




### జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి ఎన్నికలు


**జమ్మూ కాశ్మీర్, విశ్వంవాయిస్ న్యూస్ :**
2024 లోక్‌సభ ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ నమోదైంది. అయితే త్వరలో జరగ బోయే అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్ ప్రజలు అదే ఉత్సాహాన్ని ప్రదర్శిస్తారా లేదా అన్నది **మిగతా 2లో..**

## రాహుల్.. జాగ్రత్త



### విమర్శలెక్కువవుతున్నాయి...

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
విదేశాలకు వెళ్లి దేశాన్ని తక్కువ చేసి.. ఇతరుల్ని పొగడటమేంది రాహుల్? వయసు మీదకు వచ్చిన తర్వాత కూడా మెజార్టీ భారతీయులు ఏం కోరుకుంటున్నారు? వారి వేదన.. వయసు మీదకు **మిగతా 2లో..**



# ఎవరినీ వదలబోం

- మిమ్మల్ని భగవంతుడు కూడా కాపాడలేడు.. నేను మాత్రం వదిలిపెట్టను,
- బోట్లకు వైసీపీ రంగులు ఎందుకు ఉన్నాయో మాకు మాత్రం అర్థం కావడంలేదు
- సీఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**
విజయవాడ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడటానికి ప్రయత్నించిన వారిని ఎవ్వరినీ తాను వదిలిపెట్టనని, వారికి నిద్రపట్టనివ్వనని సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీ నాయకులను హెచ్చరించారు. కృష్ణా నదిలో 11.20 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నప్పుడు వైసీపీ రంగులు ఉన్న మూడు పెద్దపెద్ద బోట్లు విదిలేశారని, ఆ బోట్లు కౌంటర్‌ల వెయిట్ లను కాకుండా కాలమ్ ను ఢీకొట్టి ఉంటే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని సీఎం చంద్రబాబు అన్నారు. లక్ష **మిగతా 2లో..**

## తీవ్ర జ్వరంలోనూ ఆగని సేవలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
తగ్గని జ్వరంలోనూ లెక్క చేయని పవన్.. మీడియాకు పట్టదెందుకు? మొండితనం కొన్ని సార్లు ఆయుధంగా మారుతుంది. ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మొండితనం ఎక్కువ. మొండితనం కొన్నిసార్లు ఆయుధంగా మారుతుంది. ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మొండితనం ఎక్కువ. ఆ మాటకు వస్తే తెగింపు విషయంలోనూ ఆయన్ను వేలెత్తి చూపలేం. ఒకసారి డిసైడ్ అయ్యాక తన మాట తానే వినన్నట్లుగా అప్పుడప్పుడు వ్యవహరిస్తుంటారు పవన్ కల్యాణ్. వరద ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి సమాచారం తెలుసుకుంటున్న ఆయన.. తన ఆరోగ్య సమస్యల్ని పక్కన పెట్టేశారు. తగ్గని జర్వంతో ఇబ్బంది పడుతున్నా.. లెక్క చేయకుండా ముంపు ప్రాంతాల్లో నానా అవస్థలుపడుతున్న ప్రజల్ని కలిశారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా ఆయన ఎలాంటి జాగ్రత్తలు **మిగతా 2లో..**

## రాజ్యసభకు గల్లా జయదేవ్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ప్రముఖ పారిశ్రామికవేత్త, రెండు సార్లు గుంటూరు నుంచి లోక్ సభకు టీడీపీ తరఫున గెలిచిన గల్లా జయదేవ్ రాజ్యసభ సభ్యుడు కాబోతున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడడమే తరువాయి **మిగతా 2లో..**

### వరద బాధితులకు విశ్వంవాయిస్ రిపోర్టర్

## ఆర్థిక సాయం



**అమలాపురంటౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఇటీవల విజయవాడ వరదల్లో చిక్కుకుని సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక వ్యాపార సంస్థ శ్రీ గణేష్ కిరాణా (కుప్పాల బ్రదర్స్) కుప్పాల వీర **మిగతా 2లో..**

### ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని పట్టణ ప్రజలందరూ

## సద్వినియోగం చేసుకోవాలి



**విజయనగరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
పట్టణ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా నిలుస్తున్న ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్. కార్పొరేషను, మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు **మిగతా 2లో..**

### అక్టోబరు 29, 30ల్లో

## లాస్వేగాస్లో సదస్సు



- 'ఐటీసర్వ్' సదస్సుకు ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబుకు ఆహ్వానం
- ప్రత్యేక అతిథిగా ఐటీ మంత్రి లోకేశ్‌కు ఆహ్వానం
- వరద బాధితుల సహాయ నిధికి రూ.10 లక్షల విరాళం

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**
అమెరికాకు చెందిన ఐటీ కంపెనీల కన్సార్షియం 'ఐటీసర్వ్ అలయెన్స్' తమ వార్షిక సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును **మిగతా 2లో..**



## మోడీని నమ్మే పరిస్థితి లేదు

4

### కొత్తవలసలో సైట్ ఉంటే చాలు

## విశాఖలో ఆస్తులు ఉన్నట్లే !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
అవును మీరు వింటున్నది నిజం. ఇపుడు ఇదే నిజం. విశాఖలో ఆస్తులు ఉన్న వారితో సరిసమానంగా కొత్తవలసలో ఆస్తులు ఉన్న వారు కూడా నిలుస్తున్నారు విలువ కడితే కొత్తవలసలో ఆస్తులు ఉన్న వారిదే భవిష్యత్తు అన్నది కూడా తెలుస్తోంది. విశాఖ సిటీలో ఇపుడు విస్తరించడానికి అయితే లేదు, విశాఖలో గజం స్థలం హార్ట్ ఆఫ్ ది సిటీలో ఏకంగా లక్షన్నర దాకా పలుకుతోంది. దాంతో సొంత ఇల్లు కావాలనుకునే వారు చాలా దూరం వెళ్లాల్సి వస్తోంది. అయితే ఇటు విజయనగరం భోగాపురం ఎయిర్ పోర్టు అంటూ ఉన్నా కూడా జనాల చూపు **మిగతా 2లో..**



## లెక్క తేలింది!

### తెలంగాణ అప్పు రూ.6.85 లక్షల కోట్లు..?




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
'ధనిక రాష్ట్రం..' తెలంగాణ ఏర్పాటు సమయంలో అప్పటి టీఆర్ఎస్ ఆ తర్వాత బీఆర్ఎస్ గా మారిన పార్టీ అధినేత, అప్పటి సీఎం, ఇప్పటి ప్రతిపక్ష నేత కేసీఆర్ గొప్పగా చెప్పిన మాట. ఆదాయంలో లోటు లేనందున సంక్షేమానికీ అంతే స్థాయిలో ఖర్చు పెడతామని చెప్పేవారాయన. కానీ, రానురాను పరిస్థితులు తిరగబడ్డాయి. ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారింది. కేసీఆర్ పాలనపై ఉన్న ప్రధాన ఆరోపణ.. తెలంగాణను ధనిక రాష్ట్రం అని చెబుతూ అప్పుల రాష్ట్రంగా మార్చారని. ఆయన పదేళ్ల పాలనలో మిగులు రాష్ట్రం రుణ రాష్ట్రంగా మారిందని ప్రతిపక్షాలు ఆరోపించేవి. ఇక కాళేశ్వరం పేరిట కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టింది. దీని గురించి ఎంతో గొప్పగానూ ప్రచారం చేసుకుంది. అయితే, **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## మోడీ సాయం తెస్తారా ?

పేటలో వరద బాధితులను ఇవాళ పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా బుడమేరు వరదపై టీడీపీ -వైసీపీ బురద రాజకీయాలు చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. బుడమేరు వరదకు ఇద్దరూ కారణమే అన్నారు. ఒకరు కాంట్రాక్టులు ఇచ్చారట. మరొకరు వాటిని రద్దు చేశారట అంటూ సెటైర్లు వేశారు. విజయవాడ వరదలకు 7 లక్షల మంది నిరాశ్రయులైతే ప్రభుత్వం నిద్రపోతోందని షర్మిల మండిపడ్డారు. చంద్రబాబు విరాళాలు తీసుకోవాల్సింది చిన్న పిల్లల దగ్గర కాదని, చేతనమైతే కేంద్రం నుంచి సాయం తీసుకురావాలన్నారు. వరదలకు 6800 కోట్లు నష్టం జరిగిందని బాబు చెప్పారని, ఆయన చెప్పిన నష్టం వరకు అయినా కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.వస్తున్నారు..నష్టం అంచనా అంటున్నారు, రూపాయి మాత్రం కేంద్రం నుంచి రాలేదని ఆరోపించారు. ఇంత నష్టం జరిగింతే మోడీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీజేపీ చేసిన మోసం పై చంద్రబాబు సమాధానం చెప్పాలని షర్మిల కోరారు. విజయవాడకి రైల్ నీర్ ఇవ్వాలని తాను కేంద్రమంత్రికి లేఖ రాసినా సమాధానం లేదన్నారు. విజయవాడ నుంచి ప్రతి ఏటా 6 వేల కోట్ల ఆదాయం వస్తుందని,ఇంతా ఆదాయం వస్తుంటే కేంద్రం కనీసం మంచినీళ్ళు కూడా ఇవ్వలేదని షర్మిల విమర్శించారు. చంద్రబాబు చిన్న పిల్లల దగ్గర డబ్బులు తీసుకోవడం విడ్డూరమని, బాబు డబ్బులు తీసుకోవాల్సింది బీజేపీ నుంచి అని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ఎంపీలు బీజేపీ లో ఊడిగం చేస్తున్నారని, ఇదో పబ్లిసిటీ స్టంట్ అని అన్నారు. బీజేప నుంచి డబ్బులు తీసుకురాలేకపోతే ఎన్డీయే నుంచి తప్పుకోవాలన్నారు.

## గల్లా జయదేవ్

అని అంటున్నారు. గల్లా జయదేవ్ పేరుని టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు ఖరారు చేశారు అని అంటున్నారు. ఇటీవల వైసీపీ నుంచి ఇద్దరు ఎంపీలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఆ విధంగా ఆ రెండు సీట్లు ఖాళీ అయ్యాయి. వాటికి తొందరలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ అసెంబ్లీలో టీడీపీ కూటమికే పూర్తి మెజారిటీ ఉంది. దాంతో ఈ రెండు సీట్లూ టీడీపీ ఖాతాలోనే పడనున్నాయి. ఈ నేపథ్యంలో అందులో ఒక సీటుకు గల్లా జయదేవ్ పేరుని చంద్రబాబు ఖరారు చేశారు అని అంటున్నారు. అమర్ రాజా ఎనెర్జీ అండు మొబిలిటీ లిమిటెడ్ సంస్థకు చైర్ పర్సన్ గా ఉన్న గల్లా జయదేవ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో రాజకీయాలకు స్వచ్ఛంద విరమణ ప్రకటించారు. తన కుటుంబం, వ్యాపారాలు చూసుకుంటానని ఆనాడు ఆయన చెప్పారు. అయితే టీడీపీ కూటమి ఏపీలో బంపర్ మెజారిటీతో విజయం సాధించడం, అదే సమయంలో కేంద్రంలో బీజేపీ టీడీపీ మద్దతుతో ఏర్పాటు కావడంతో గల్లా జయదేవ్ తన మనసు మార్చుకున్నారు అని అంటున్నారు. ఆయన తిరిగి రాజకీయాలలో చురుకుగా వ్యవహరించాలని భావిస్తున్నట్లుగా ప్రచారం సాగింది. ఆయన రెండు సార్లు ఎంపీగా పని చేయడంతో పాటు జాతీయ స్థాయిలో అందరితో ఉన్న పరిచయాలకు దృష్టిలో ఉంచుకుని ఆయనను ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమిస్తారు అని మొదట ప్రచారం సాగింది. అయితే ఆయన అనుభవాన్ని పెద్దల సభలో వినియోగించుకోవాలని భావించి ఇపుడు గల్లాను రాజ్యసభకు పంపించాలని బాబు ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఇక గల్లా రెండు సార్లు ప్రాతినిధ్యం వహించిన గుంటూరు లోక్ సభ సీటులో ఎన్నారై అపర కుబేరుడు అయిన పెమ్మసాని చంద్రశేఖర్ తో బాబు భర్తీ చేశారు. ఆయనకు ఎంపీ సీటు ఇస్తే బంపర్ మెజారిటీతో గెలిచారు. అంతే కాదు కేంద్ర మంత్రిగా కూడా అయ్యారు. అదే గల్లా పోటీ చేసి ఉంటే కేంద్ర మంత్రి అయ్యేవారు అని అంతా అనుకున్నారు. ఇక పెమ్మసాని గుంటూరు వాసి కావడంతో పాటు అక్కడ రాజకీయంగా పాతుకుపోయేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. దాంతో గల్లాకు లోక్ సభ సీటు ఎక్కడ అన్నది ఒక ప్రశ్నగా ఉంది. దాంతో ఆయనను రాజ్యసభకు పంపించడం ద్వారా ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకోవాలన్నదే బాబు ఆలోచన అని చెబుతున్నారు. ఇక గల్లా జయదేవ్ ని మోపిదేవి వెంకట రమణ సీటులో రీప్లేస్ చేస్తారు అని అంటున్నారు. 2026 వరకూ ఈ ఎంపీ సీటు పదవి కాలం ఉంది. మరో వైపు వైసీపీ ఎంపీ పదవికి రాజీనామా చేసిన బీద మస్తాన్ రావును అదే సీటు ఇస్తూ కొనసాగిస్తారు అని అంటున్నారు. అంటే ఒక బీసీకి ఒక ఓసీకి ఈ రెండు సీట్లు ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం తో పాటు అనుభవానికి కూడా పెద్ద పీట వేసినట్లు అవుతుందని బాబు లెక్క వేస్తున్నారు అని అంటున్నారు. ఇక గల్లా జయదేవ్ ని రాజ్యసభకు పంపడం ద్వారా పెద్దల సభలో బీజేపీ అవసరాలను తీర్చడం అదే సమయంలో వైసీపీకి ఈ రోజుకీ ఉన్న 9 మంది ఎంపీల మద్దతు బీజేపీకి దక్కకుండా చూడడం అన్న లక్ష్యాలు ఉన్నాయని అంటున్నారు. ఆ పని ఎంతో అనుభవంతో పాటు బీజేపీ పెద్దలతో మంచి పరిచయాలు ఉన్న గల్లా చేయగలరని బాబు నమ్ముతున్నారు అని అంటున్నారు. మొత్తానికి గల్లా రెండు సార్లు లోక్ సభ నుంచి ఎంపీ అయ్యారు. ఈసారి పెద్దల సభలో కనిపించబోతున్నారు అన్న మాట. దటీజ్ మ్యాటర్.

## ఆర్థిక సాయం

వెంకట సత్యనారాయణ (శ్రీను)కుప్పాల రామకృష్ణ కుప్పాల వేంకటేశ్వర రావు (బుజ్జి) అమలాపురం మండలం జనుపల్లి గ్రామం వారు అండగా నిలబడి సి ఎం సహాయ నిదికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్ కు 50వేల రూపాయల చెక్ ను అందచేసారు. కుప్పాల బ్రదర్స్ లో ఒకరైన వెంకటేష్ విశ్వం వాయిస్ దిన పత్రికలో రిపోర్టర్ గా పని చేస్తూ వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు విశ్వం వాయిస్ చైర్మన్ సునీల్ కుమార్ మన సంస్థ తరుపున వరద బాధితులకు మనమందరం అండగా నిలవాలని కోరారు వరద బాధితులకు సాయం చేయటానికి ముందుకు వచ్చిన విశ్వం వాయిస్ రిపోర్టర్ వెంకటేష్ కి విశ్వం వాయిస్ సంస్థ చైర్మన్ ఖండవల్లి సునీల్ కుమార్ అభినందనలు తెలియజేసారు.

## సద్వినియోగం చేసుకోవాలి

ఉచితంగా ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ సేవలు అందుబాటులో ఉంటాయన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ప్రజలకు అందుబాటులో జిల్లా వ్యాప్తంగా 43 సిసి కెమెరాలు విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్., జిల్లాలోని విజయనగరం 1వ పట్టణ, 2వ పట్టణ, విజయనగరం రూరల్, నెల్లిమర్ల, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తమ అవసరాల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్ మోనటరింగు సిస్టం) సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

## పాగా ఎవరిది !

చూడాల్సి ఉంది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత తొలిసారి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో చూసిన అధిక ఓటింగ్ శాతం కొనసాగుతుందో లేదా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో వ్యక్తం అవుతోంది. 2000 సంవత్సరం తర్వాత అక్కడ క్రమేపి పోలింగ్ శాతం పెరుగుతూ వస్తోంది. వేర్పాటువాదుల బహిష్కరణ పిలుపులు ఉన్నప్పటికీ 2014 ఎన్నికల్లో 65.5 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల ప్రక్రియపై ఓటర్లు నమ్మకాన్ని ఉంచారు. భారతీయ జనతా పార్టీ 2014లో 60 శాతం కంటే ఎక్కువ ఓటింగ్‌తో 25 సీట్లు గెలుచుకుంది, అయితే నేషనల్ కాన్ఫరెన్స్ ఒకప్పుడు బలంగా ఉండేది. అయితే క్రమేపి దాని ప్రభావం క్షీణిస్తూ వస్తోంది. ఈ ప్రాంత రాజకీయ భవిష్యత్తును నిర్వచించడంలో ఈ ఎన్నికలు కీలకం కానున్నాయి. ఆర్టికల్ 370ని 2019 రద్దు చేసిన తర్వాత జమ్మూ మరియు కాశ్మీర్ రాజకీయ దృశ్యం ఒక్కసారిగా మారిపోయింది. దశాబ్దంలో ఈ ప్రాంతం యొక్క మొదటి అసెంబ్లీ ఎన్నికలు దాని భవిష్యత్తు పాలనను నిర్వచించనున్నాయి. కాశ్మీర్ జనాభాలో ముస్లింలు 96 శాతానికి పైగా ఉండగా, ఈ ప్రాంతం దశాబ్దాల వేర్పాటువాదం మరియు మిలిటెన్సీతో రూపుదిద్దుకుంది. ముఖ్యంగా 1987 ఎన్నికల తర్వాత. కానీ 1990ల నుండి, మిలిటెన్సీ తగ్గుముఖం పట్టడంతో, ఎన్నికల రాజకీయాలు మళ్లీ పట్టు సాధించాయి. 2002, 2008, మరియు 2014లో జరిగిన కీలక ఎన్నికలలో కొనసాగుతున్న అశాంతి ఉన్నప్పటికీ గణనీయమైన ఓటింగ్ నమోదైంది. కాశ్మీర్ ప్రజాస్వామ్య ప్రక్రియకు ఈ ఎన్నికలు కీలక ఘట్టం. ఇది అనేక సంవత్సరాల గందరగోళం మరియు దాని ప్రత్యేక హోదా రద్దు తర్వాత ప్రాంతం యొక్క భవిష్యత్తు పాలనలో సంభావ్య శాశ్వత మార్పును చూపుతుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇటువంటి తరుణంలో కాశ్మీర్ ఓటర్లు ఏ పార్టీకి పట్టం కడతారో అన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. జమ్మూ కాశ్మీర్‌కు మూడు దశల్లో ఎన్నికల్లో జరగనున్నాయి. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25 మరియు అక్టోబర్ 1న ఎన్నికలు జరగనున్నాయి

## రాహుల్.. జాగ్రత్త

వచ్చిన తర్వాత కూడా మెజార్టీ భారతీయులు ఏం కోరుకుంటున్నారు? వారి వేదన.. ఆవేదన ఏమిటి? వారి ఆశల్ని వినాలన్న ఆలోచన కాంగ్రెస్ ముఖ్యనాయకుడు రాహుల్ గాంధీకి రాదా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఇంట్లో పంచాయితీ ఉంటే ఇంట్లో కూర్చొని తేల్చుకోవాలి. లేదంటే.. ఇంటి బంధువుల్ని ఇంటికి పిలిపించి మాట్లాడాలి సెటిల్ చేయాలి. అంతేకాదు.. ఊళ్లోకి వెళ్లి ఇంటిని నోటికి వచ్చినట్లుగా మాట్లాడితే ప్రయోజనం ఉంటుందా? దాని కారణంగా లాభం సంగతేమో కానీ నష్టమే ఎక్కువన్న విషయం చిన్నపిల్లాడికి కూడా అర్థమవుతుంది. మరి.. ఈ విషయం రాహుల్ కు ఎందుకు అర్థం కానట్లు? అన్నది ప్రశ్న. తాజాగా అమెరికాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ.. ఎప్పటిలానే మోడీ సర్కారుపై విమర్శలు సంధించారు. అదే సమయంలో అమెరికా.. చైనా అంటూ చాలానే మాటలు చెప్పారు. తెలుగును ప్రస్తావిస్తూ.. ఆయన కొన్ని ఉదాహరణలు చెప్పారు. ఆయన తీరులోనే ఆలోచిస్తే.. మన దేశానికి వచ్చే అమెరికా అధ్యక్షుడు కానీ.. చైనా అధినేత కానీ ఎప్పుడైనా తమ దేశంలోని రాజకీయాలను.. అక్కడి పొలిటికల్ పంచాయితీలను భారత్ లో పర్యటించే వేళలో ప్రస్తావిస్తారా? అన్నది చూస్తే.. సమాధానం ఇట్టే వచ్చేస్తుంది. నిద్ర లేచింది మొదలు వారే స్ఫూర్తిదాతలు అని చెప్పే రాహుల్.. మరి.. వారి తీరును ఎందుకు ఫాలో కారు? అన్నది సందేహంగా మారింది. తన అమెరికా పర్యటనలో ఎన్ ఆర్ ఐలతో భేటీ అయిన ఆయన ప్రసంగించారు. ఇందులో కొన్ని కీలక వ్యాఖ్యల్ని చూస్తే.. – భారత రాజకీయాల్లో ప్రేమ.. గౌరవ మర్యాదలు.. మానవత్వం లోపించాయి – మేం మాత్రం కుల, మత, సంస్కృతి, చరిత్ర అనే తేడాల్లేకుండా ప్రతి ఒక్కరికి సమానావకాశాలు కల్పించేలా ప్రయత్నిస్తున్నాం. – ఆర్ఎస్ఎస్ భారత్ ను ఒక భావజాలంగా భావిస్తుంది. మహిళల్ని ఇంటికే పరిమితం కావాలనే ధోరణి ఉంటుంది. – అమెరికా మాదిరి మేం కూడా ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం కల్పించాలని కోరుకుంటాం. భారత ఎన్నికల ఫలితాలు వచ్చిన కొద్ది క్షణాల్లోనే ప్రజలు బీజేపీకి.. మోడీకి భయపడటం మానేశారు – ఇది రాజ్యాంగాన్ని అర్థం చేసుకున్న ప్రజలు సాధించిన భారీ విజయం – అన్ని ప్రాంతాల భాషలను.. సంస్కృతులను గౌరవించాలి. అన్ని కులాలను గౌరవించాలి – ఏకలవ్యుడి ఉదంతాన్ని ఉటంకిస్తూ.. నైపుణ్యత ఉన్న వారిని పాలకులు గౌరవించటం లేదు. – భారత్.. అమెరికా మధ్య స్వేచ్ఛాయుత రాకపోకలు ఉండదలన్నదే ఆకాంక్ష – చైనాతో పోలిస్తే భారత్ లో నిరుద్యోగం ఎక్కువ భారత్ సహా ప్రాశ్చాత్య దేశాలు తమ ఉత్పత్తిని మానేసి.. ఆ పని చైనాకు అప్పజెప్పాయి. – భారత జాతీయ గీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది. అన్ని రాష్ట్రాల్ని సమానంగాచూపిస్తుంది. – ఏ రాష్ట్రం ఎక్కువా కాదు.. తక్కువా కాదు. – తెలుగు కేవలం భాషగా మాత్రమే కాకుండా చరిత్ర.. సంప్రదాయం.. సంస్కృతిగా చూస్తాం. – హిందీతో పోలిస్తే తెలుగు భాష అంత ముఖ్యం కాదని ఒక వేళ ఆ రాష్ట్ర ప్రజలకుచెబితే అది వారిని అవమానించినట్లే. – ఈ చిన్న తేడాను కొందరు అర్థం చేసుకోవటం లేదు. రాహుల్ వ్యాఖ్యలనే తీసుకొని కొన్ని ప్రశ్నలు సంధిస్తే.. ఆయన మాటల్లోని డొల్లతనం ఇట్టే అర్థమవుతంది. 1. రాష్ట్రాలను సమంగా చూస్తామన్న చిలకపలుకులు పలికే రాహుల్.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వేళ చేసిందేంటి? 2. అందరిని సమంగా చూస్తామని చెప్పే ఆయన.. విభజన వేళలో ఇరు ప్రాంతాల వారికి సమంగా న్యాయం చేయలేదేం? 3. చైనాకు ఉత్పత్తి అవకాశం ఇచ్చామని చెబుతున్నారు. పదేళ్లుగా మోడీ ప్రభుత్వం కొలువు తీరి ఉంది. అంతకు ముందంతా కాంగ్రెస్సే ఏలింది కదా? అప్పుడెందుకు చేయనట్లు? 4. చైనాతో పోలిస్తే భారత్ లో నిరుద్యోగం ఎక్కువన్నదే పాయింట్ అయితే.. 2004-2014 మధ్యలో ఉన్న నిరుద్యోగంతో పోలిస్తే గడిచిన పదేళ్లలో పెరిగిందా? 5. భారత రాజకీయాల్లో ప్రేమ.. అభిమానాలు తగ్గాయంటున్నారు. ఇప్పుడు మీరున్న అమెరికాలో జరుగుతున్న అధ్యక్ష ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు చేసుకుంటున్న విమర్శలు.. వ్యాఖ్యలు వినట్లేదా? 6. అందరిని సమానంగా చూస్తే.. కాంగ్రెస్ మైనార్టీల పక్షపాతి అన్న ముద్ర ఎందుకు పడిందంటారు?

## ఎవరినీ వదలబోం

మందిని జలసమాధి చెయ్యడానికి జగన్ కుట్ర, ఆఇద్దరూ అమలు చేశారు, లోకేష్ కృష్ణా నదిలో వదిలిన బోట్లకు వైసీపీ రంగులు ఎందుకు ఉన్నాయో మాకు మాత్రం అర్థం కావడంలేదని, అయితే ఆ బోట్లను కృష్ణా నదిలిలో వదిలిపెట్టిన వాళ్లను మాత్రం మేము వదిలిపెట్టే ప్రసక్తేలేదని సీఎం చంద్రబాబు నాయుడు ఆ బోట్లను వదిలిన వారికి వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ఆ ప్రాంతంలోని ప్రజలకు అందుతున్నాయా, లేదా ? అని సీఎం చంద్రబాబు నాయుడు ఆ ప్రాంతంలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుల ముసుగులు త్వరలోనే తొలగిస్తామని, అందులో ఎలాంటి అనుమానం లేదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నేర సామ్రాజ్యాన్ని విస్తరించడానికి దానికి రాజకీయ ముసుగు తొడిగితే చూస్తూ ఊరుకోమని, ఆ నేరస్తుల రాజకీయ ముసుగులు మొత్తం తొలగిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. వరద బాధితులను ఆదుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని, వారికి వంద శాతం న్యాయం చేస్తామని తాను హామీ ఇస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు.. కోర్టును తప్పుదొవపట్టిస్తున్న జగన్, కోర్టుకు రావాలంటే నామోషి, పీపీ లక్ష్మీనారాయణ కృష్ణా నదిలో ఏ ఉద్దేశంతో పెద్ద పెద్ద పడవలు వదిలేశారు అనే విషయంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని, ఈ కుట్రలో భాగం ఉన్న వారిని ఎవరినీ వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీ నాయకులను హెచ్చరించారు. రాజకీయంగా కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక ఇలాంటి బురద రాజకీయాలు చేస్తున్న వారికి సరైన బుద్ధి చెప్పాలని సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు మనవి చేశారు. కృష్ణా నదిలో బోట్ల వదిలిన కుట్రకోణం కేసులో ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పడవలను నదిలో వదిలినట్లు నేను మాత్రం వాళ్లను వదలనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు.

## ఆగని సేవలు

తీసుకోకపోవటం కనిపించింది. పేదల ఇళ్ల వద్దకు బోటులో వెళ్లటం.. బురదమయంగా మారిన ప్రాంతాల్లో కాళ్లకు చెప్పులు లేకుండా నడుస్తూ.. ప్రతి ఒక్కరు చెప్పే కష్టాల్ని.. వేదనల్ని వింటూ.. వారికి భరోసాను ఇస్తూ ముందుకు సాగారు. తాను ప్రాతినిధ్యం వహించే పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు ముంపు ప్రాంతాన్ని సందర్శించారు. బోటు ఎక్కిన పవన్.. కలెక్టర్ తో కలిసి ముంపునకు గురైన కాలనీలకు వెళ్లి.. ముంపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం స్థాయి వ్యక్తిని తక్కువ చేసి చూడలేం. అందునా ఆ పదవిలో పవన్ కల్యాణ్ ఉన్నప్పుడు ఆ పదవికి ఆటోమేటిక్ గా వచ్చే పవర్ అంతా ఇంతా కాదు. అయినప్పటికీ ఆయనకు.. ఆయన చేసే పనులకు ప్రధాన మీడియాలో లభించే స్థానం.. ఆయన్ను కవర్ చేసే విషయంలో వ్యవహరించే తీరు కాస్త భిన్నంగా ఉండటం కనిపించదు. ఒక డిప్యూటీ సీఎం స్థాయి నేత జ్వరంతో బాధ పడుతూ.. కాళ్లకు చెప్పుల్లేకుండా బురదతో నడుచుకుంటూ కిలోమీటర్ల కొద్దీ నడిచినప్పుడు.. ఆ అంశం ఎందుకు హైలెట్ కాదు? దాన్ని కనీసం కూడా ప్రస్తావించని ప్రధాన మీడియా సంస్థల్ని ఏమనాలి? ఎలా చూడాలి? ఇదే పని వేరే వారు చేసి ఉంటే.. కాళ్లకు చెప్పుల్లేని ఫోటోలను వేసి.. దానికి ఎర్ర సర్కిల్ వేసి మరీ.. ప్రస్తావించటం.. ప్రజలకు తెలిసేలా చేస్తారు కదా? మరి.. పవన్ విషయంలో అలాంటివేమీ ఎందుకు జరగవు? పవన్ చేసే పనులు.. పడే కష్టం ఎందుకు కనిపించదన్న వాదన ఈ మధ్యన అంతకంతకూ ఎక్కువ అవుతోంది. దీనికి సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి ప్రధాన మీడియా సంస్థలకు ఏదో ఒక రోజు ఎదురవుతుందన్న అభిప్రాయం పవన్ అభిమానుల్లో వ్యక్తమవుతోంది.

## లాస్వేగాస్లో సదస్సు

ఆహ్వానించింది. సదస్సుకు ప్రత్యేక అతిథిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్కు ఆహ్వాన పత్రం అందించింది. 'సినర్జీ' పేరుతో నిర్వహించే ఈ సదస్సు అక్టోబరు 29, 30 తేదీల్లో లాస్వేగాస్లోని సీజర్ ప్యాలెస్లో జరగనుంది. ఐటీసర్వ్ అలయెన్స్ గవర్నింగ్బాడీ ఛైర్మన్ అమరేశ్వరరావు వరద, సభ్యుడు వినోద్బాబు ఉప్పు, ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు సురేష్ మానుకొండ సోమవారం చంద్రబాబు, లోకేశ్లను కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సదస్సుకు తాను హాజరవుతానని మంత్రి లోకేశ్.. ప్రతినిధులకు హామీనిచ్చారు. ఐటీసర్వ్ అలయెన్స్ వార్షిక సదస్సులో 2,500కు పైగా ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలు, ప్రయోగాలు, ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ వంటి కొత్త టెక్నాలజీలకు సంబంధించిన అంశాలపై లోతైన చర్చలు జరుగుతాయని సంస్థ ప్రతినిధులు వారికి వివరించారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. ఐటీసర్వ్ అలయెన్స్ సుమారు 2,500 చిన్న, మధ్యతరహా ఐటీ స్టాఫింగ్, సర్వీసెస్ కంపెనీలతో ఏర్పాటైన కన్సార్షియం. ఈ కన్సార్షియంలోని కంపెనీల మొత్తం వార్షిక ఆదాయం 1,000 కోట్ల అమెరికా డాలర్లు. ఈ సంస్థకు అమెరికాలోని 21 రాష్ట్రాల్లో చాప్టర్లు ఉన్నాయి. అమెరికాతోపాటు, భారత్లోనూ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. భారత్లో ఐటీసర్వ్ అలయెన్స్కు అనుబంధంగా ఉన్న కంపెనీలు హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు, నోయిడా వంటి నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఐటీసర్వ్ నేషనల్ ప్రెసిడెంట్ జగదీష్ మొసాలి, ప్రతినిధులు రఘు చిట్టిమళ్ల, సురేష్ పొట్లూరి ఆహ్వాన పత్రంలో పేర్కొన్నారు.

**ఇన్నోవేషన్, పురోగతికి మార్గదర్శి మీరు :** 'సినర్జీ-2024లో వివిధ రంగాలను ప్రభావితం చేసే గొప్ప నాయకులు, ఇన్నోవేటర్స్, అనేక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవుతారు. ముఖ్యంగా ఐటీ రంగం నుంచి పెద్ద సంఖ్యలో ప్రముఖులు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్కు నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా మీరు అందించిన అద్భుత నాయకత్వం.. అభివృద్ధికి, ఇన్నోవేషన్కు మిమ్మల్ని మార్గదర్శిగా నిలిపాయి' అని చంద్రబాబుకు ఇచ్చిన ఆహ్వానపత్రంలో ఐటీసర్వ్ అలయెన్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఏపీకి పలు దఫాలు సీఎంగా ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మక విధానాలు ఆంధ్రప్రదేశ్ను ఐటీ హబ్, ఆర్థిక పురోభివృద్ధికి కేంద్రంగా మార్చాయని, ఆయనకు 'దార్శనిక నేత'గా దేశవిదేశాల్లోనూ పేరుప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ను టెక్నాలజీ పవర్హౌస్ మార్చడంలో చంద్రబాబు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. అలాంటి గొప్ప నాయకుడు తమ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరవడం ఎంతో గౌరవప్రదంగా భావిస్తామని చెప్పారు. గతంలో జరిగిన ఐటీసర్వ్ అలయెన్స్ వార్షిక సదస్సుల్లో అమెరికా మాజీ అధ్యక్షులు జార్జి బుష్, బిల్ క్లింటన్లతోపాటు, హిల్లరీ క్లింటన్, సద్గురు జగ్గీవాసుదేవ్, నిక్కీ హేలీ వంటి ప్రముఖులు హాజరయ్యారని తెలిపారు. వచ్చే నెలలో జరిగే 'సినర్జీ' సదస్సుకు ప్రత్యేక అతిథిగా పెప్సీకో మాజీ సి.ఇ.ఒ. ఇంద్రా నూయీ కూడా హాజరవుతున్నారు.

## విశాఖలో ఆస్తులు ఉన్నట్లే !

మాత్రం కొత్తవలస మీదనే ఉంది.ఎందుకంటే కొత్తవలస దూరం కాదు అన్నది మానసికంగా జనంలో ఏర్పడిన భావన. పెందుర్తి ఒకనాడు విశాఖకు దూరం అనుకున్నా ఇపుడు పార్ట్ ఆండ్ పార్శల్ అయిపోయింది. అదే తీరున కొత్తవలస కూడా విశాఖలో భాగం అవుతోంది. ఒక విధంగా చెప్పుకోవాలీ అంటే ఉత్తరాంధ్రాలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న ప్రాంతంగా కొత్తవలసను చెప్పుకోవాల్సి ఉంది. కొత్తవలస విశాఖకు 27 కిలోమీటర్ల దూరంలో ఉంది. అయితే అటు రైల్వే ట్రాక్ ఉంది. ఇటు సిటీ బస్సులు ఉన్నాయి. దాంతో విశాఖకు వచ్చేందుకు విశాఖ సిటీతోనే ఉండేందుకు ఈ రవాణా సదుపాయం పూర్తిగా ఆస్కారం కల్పిస్తోంది. మరో వైపు చూస్తే కొత్తవలస అన్నది ఒక అందమైన గ్రామీణ ప్రాంతం. అక్కడ నుంచి ఇంకాస్తా వెళ్తే అరకు వైపుగా వెళ్లవచ్చు. అటు అద్భుతమైన పర్యాటక ప్రాంతాలకు చేరువగా కొత్తవలస ఉంది. నిజానికి చూస్తే భౌగోళికంగా కొత్తవలస విజయనగరం జిల్లాలో ఉంది. ఎస్ కోట నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. అయితే ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి నేతలు కొత్తవలసతో పాటు ఎస్ కోటను మొత్తంగా విశాఖ జిల్లాలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారు ఎందుకంటే విశాఖ ఎంపీ సీటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆరు విశాఖ జిల్లాలోనే ఉన్నాయి. ఒక్క ఎస్ కోట మాత్రమే విజయనగరంలో ఉంది. దాంతో దానిని విశాఖలో చేర్పించేందుకు కూడా పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. అది కనుక జరిగితే కొత్తవలస పూర్తిగా విశాఖ జిల్లాలోకే వస్తుంది. ఇక కొత్తవలసను అటు ఉద్యోగస్తుల నుంచి ఇటు మధ్యతరగతి వర్గాలు అంతా ఎక్కువగా ఇష్టపడుతున్నారు. దానికి కారణం కొత్తవలసలో ఇల్లు ఉన్నా లేక సైట్ ఉన్నా కూడా అది గొప్ప ఆస్తి అవుతుందని వారి ఆలోచన. అంతే కాదు అందమైన విశాఖ నగరానికి ఆనుకుని ఉన్నామని కూడా అంతా అనుకుంటారు. విశాఖలో ఈ రోజున ఇల్లు కొనాలన్నా లేక స్థలం తీసుకోవాలన్న కోట్లు తీయాల్సిందే. అదే కొత్తవలసలో అయితే రీజనబుల్ ధరలలో సైట్లు దొరుకుతున్నాయి. కొత్త వెంచర్లు అన్నీ అక్కడే స్టార్ట్ చేస్తున్నారు. దాంతో కొత్తవలస సరికొత్తగా కనిపిస్తోంది. ఒక ఇంటి వారు కావాలనుకున్న వారికి ఇంతకు మించిన చాయిస్ లేదు అన్నట్లుగా కొత్తవలస ఊరిస్తోంది. ఆ మధ్య దాకా కొత్తవలసలో గజం పది వేల రూపాయలు ఉండేది, కానీ ఇపుడు మారిన పరిస్థితులు జనాలలో వచ్చిన మార్పు, విశాఖలో అంతర్భాగంగా ఉండడం, ఏ రోజు అయినా విశాఖలోనే కలుస్తుంది అన్న ఆలోచనలు అన్నీ కలసి ఒక్కసారిగా ధరలను పెంచేశాయి. గజం ఇపుడు పదిహేను వేల పై దాటి పలుకుతోంది అంటే కొత్తవలసలో భూములకు రెక్కలు వచ్చినట్లే అని అంటున్నారు. అంతకంతకు తన గిరాకీ పెంచుకుంటూ పోతున్న కొత్తవలసలో ఏమి లేదు అన్నదే ప్రశ్న. అంటే అన్నీ ఉన్నాయనే అంటున్నారు. కొత్తవలసలో నుంచి విశాఖలో ఉద్యోగ ఉపాధి కోసం నిత్యం షటిల్ సర్వీస్ చేసే వారు కూడా అత్యధికంగా ఉన్నారు అంటే అది విశాఖతో ఎంతలా ముడి వేసుకుని పోయిందో కూడా చూడాల్సి ఉంది. ఇంకో వైపు చూస్తే కొత్తవలస కేరాఫ్ మధ్యతరగతి అన్న భావన ఉంది. మధ్యతరగతి జీవులకు అది స్వర్గధామంగా మారుతోంది. విశాఖలో తమకూ ఒక సైట్ ఉండాలనుకునే వారి కోరికను ఎంచక్కా తీరుస్తున్న కల్పవల్లిగా కూడా కొత్తవలసను అంతా చూస్తున్నారు. ఫలితంగా కొత్తవలసలో ఒక కొత్త వెంచర్ వేయాలీ కానీ హాట్ కేకుల్లా స్థలాలు అమ్ముడు పోతున్నాయని కూడా రియల్ బిజినెస్ లెక్కలు చెబుతున్నాయి. ఇక కొత్తవలసలో భూములు స్థలాలు కొనడం ద్వారా భవిష్యత్తు పెట్టుబడులకు మార్గంగా కొంతమంది మదుపరులు భావిస్తున్నారు. అయితే ఈ పెట్టుబడులు పెట్టేవారు ఎవరైనా లాంగ్ టెర్మ్ లో పెట్టుబడులు పెడితే హైదరాబాద్లో భూములకు మించి అంతకు అంతా కొత్తవలసలోనూ వస్తుందని అంటున్నారు ఈ రోజున కొత్తవలసలో రెండు వందల గజాల స్థలం ఇరవై లక్షలకు వస్తోంది. ఇదే ఫ్యూచర్ లో కోటికి మించినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. ఎందుకంటే భూమికి ఉన్న డిమాండ్ ఒకటైతే కొత్తవలసకు ఉన్న ప్రయారిటీ దానికి రెట్టింపు చేస్తోంది. మొత్తమ్మీద చూస్తే కొత్త కొత్త ఆశలతో ఉన్న వారికి కొత్తవలస నేనున్నాను అని అభయం ఇస్తోంది. రియల్ ఎస్టేట్ బిజినెస్ నే కాదు సామాన్యుడిని దీవిస్తోంది. రానున్న రోజులలో కొత్తవలస గ్రేటర్ విశాఖ లో అతి ముఖ్య భాగం అవుతుంది అనడంలో అయితే సందేహం లేదు అన్నది అందరి మాటగా ఉంది.

## లెక్క తేలింది!

గత ఏడాది అక్టోబరులో సరిగ్గా ఎన్నికల ముందు కాళేశ్వరంలో ప్రధానమైన మేడిగడ్డ కుంగడం కేసీఆర్ ప్రభుత్వాన్నే కుంగదీసింది. ఆర్థిక సంఘం ముందుకు లెక్క 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగఢియా సారథ్యంలో ప్రస్తుత తెలంగాణలో పర్యటిస్తోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కార్యాలయం అయిన ప్రజాభవన్‌లో సోమవారం వివిధ పార్టీల నాయకులను కలిసింది. ఈ సందర్భంగా వారు కేంద్రా పన్నుల్లో రాష్ట్రానికి వచ్చే వాటాను 50 శాతానికి పెంచాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాలు వివిధ మార్గదర్శకాలను ఫాలో అవుతూ ప్రగతి శీలంగా ఉన్నందున వాటికి ప్రోత్సాహకాలు పెంచాలని విన్నవించారు. ఇక మంగళవారం అరవింద్ పనగఢియాతో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కీలక మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశాన్ని కేంద్ర ఆర్థిక సంఘం దృష్టికి తీసుకెళ్లారు. కాగా, ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ తెలంగాణకు రూ.6.85 లక్షల కోట్లు అప్పుగ ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం నుంచి అదనపు సహాయాన్ని అర్థించారు. తెలంగాణను ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ప్రకటించారు. కాగా, కేంద్ర ఆర్థిక సంఘం వద్దనే సీఎం రేవంత్ ప్రస్తావించారంటే.. తెలంగాణ అప్పు ఎంతనో తేలిపోయింది.

తెలుగు రాష్ట్రాల అప్పులెన్నో..? తెలుగు రాష్ట్రాల్లో గత పదేళ్లలో చర్చనీయాంశం రుణాలే. ఏపీలో ఒకలా.. తెలంగాణలో మరోలా ఇవి ప్రధానంగా వార్తల్లో నిలిచాయి. 2019-24 మధ్య జగన్ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా రుణాలు తెచ్చిందనే ఆరోపణలున్నాయి. అంతకుముందు చంద్రబాబు ప్రభుత్వం ప్రజా ధనాన్ని లెక్కలేకుండా ఖర్చుపెట్టిందని వైసీపీ విమర్శించేది. ఇటు తెలంగాణ కేసీఆర్ సర్కారు దుబారాక పాల్పడి అప్పుల రాష్ట్రంగా మార్చిందనే ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు తెలంగాణకు రూ.6.85 లక్షల కోట్ల అప్పు ఉందని రేవంత్ కేంద్ర ఆర్థిక సంఘం వద్ద ప్రస్తావించడం చూస్తుంటే మొత్తం లెక్క తేలినట్లే.

## ఎడిటర్ వాయిస్

### బతికి సాధిద్దాం

క్షణికావేశంలో ఎంతో మంది తమ జీవితాలకు ఆత్మహత్యల రూపంలో ముగింపు పలకటం అత్యంత బాధాకరమైన విషయం. ప్రతీ సంవత్సరం 8 లక్షల మంది వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకొం టున్నారని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ సంస్థల నివేదికలు చెబుతున్నాయి. ప్రతి 40 సెకన్లకు ఒక ఆత్మహత్య జరుగుతోంది. అంటే రోజుకు 3000 మంది ప్రాణాలు విడుస్తున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన ప్రతి ముగ్గురిలో ఒక మహిళ ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలు వివిధ కారణాలతో తన జీవితంలో రెండు/మూడు సార్లు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. యువకులు, మధ్య వయస్సు కలిగిన వారు (15-45 సంవత్సరాల మధ్య ఉన్న వారు) ఎక్కువగా ఆత్మహత్య చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, కుంగుబాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి, గృహ హింస, వివక్షత, అవమానం, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, మత్తు పదార్థాలు, విఫల ప్రేమ, భావావేశం తదితర కారణాలతో ఆత్మహత్య చేసుకొంటున్నారు. భారత దేశం ఆత్మహత్యల నివేదికలో పన్నెండవ స్థానంలో వుంది. పురుగుమందులు తీసుకుని సుమారు 20 శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆత్మహత్య చేసుకొనేవారిలో రోజువారీ వేతన జీవులు 22.4 శాతం, గృహిణులు 17.1 శాతం, విద్యార్థులు 7.6 శాతం, నిరుద్యోగులు 9.6 శాతం ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతోంది. ఆత్మహత్య ప్రయత్నం కూడా మన దేశంలో నేరంగా పరిగణిస్తారు. ఎంతటి సమస్యనైనా తన విచక్షణా జ్ఞానంతో పరిష్కారం కోసం ఆలోచనలు చేయాలి. ముఖ్యంగా మానసిక ఒత్తిడి (స్ట్రెస్) జయించాలి. శారీరక మానసిక సామర్థ్యాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించుకో వాలి. విజయం సాధించినప్పుడు అభినందనలు ఎలా చెబుతారో ఓటమి పాలైనప్పుడు మరింత ధైర్యం చెబుతూ, వెన్నంటే నడవాలి. ధైర్యం నింపాలి. భరోసా కల్పించాలి. అప్పుడే యువత ఆత్మహత్యలు తగ్గించగలం. సంక్షేమ పథకాలు అమలుతో కొంతమేరకు ఉపశమనం కలిగించినా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచటం ద్వారా, బతుకులకు భరోసా కల్పించటం ద్వారా ఈ ఆత్మహత్యలు తగ్గించవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇతర సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో "ఆత్మహత్యలను నివారించే దిశగా" (వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే) సెప్టెంబర్ 10వ తేదీన అవగాహన కల్పిస్తూ, ప్రజలను చైతన్యవం తులను చేస్తున్నాయి. నిరాశను జయిద్దాం. బతికి సాధిద్దాం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పశ్చిమ దేశాలలో ప్రజాస్వామ్యపు వికృత రూపం

ఉక్రెయిన్ యుద్ధం విషయంలో కూడా అమెరికన్ ప్రజల అభిప్రాయం యుద్ధం కొనసాగడానికి అనుకూలంగా లేదు. ఆ యుద్ధాన్ని నిలుపుచేసి, సంప్రదింపుల ద్వారా శాంతి నెలకొల్పేందుకు పూనుకోవాలని వారు కోరుతున్నారు. కాని అటువంటి శాంతియుత ఒప్పందం కుదిరేందుకు ఉన్న అన్ని అవకాశాలనూ అమెరికన్ ప్రభుత్వం, (బ్రిటన్‌తో జట్టు కట్టి) చెడగొట్టింది. రష్యాకు, ఉక్రెయిన్‌కు నడుమ గతంలో మిన్స్క్‌లో కుదిరిన ఒప్పందాలేవీ తమకు ఆమోదయోగ్యం కాదని అప్పటి బ్రిటిష్ ప్రధాని బోరిస్ జాన్సన్ ద్వారా ఉక్రెయిన్‌కు సందేశం పంపి యుద్ధం మొదలవడానికి దారి తీసింది అమెరికాయే. ఇప్పుడు కూడా పుతిన్ శాంతి స్థాపనకు దోహదం చేసే కొన్ని ప్రతిపాదనలు చేసినప్పుడు వాటిని తోసిరాజని, కుర్స్క్ ప్రాంతం మీద దాడికి పూనుకునేలా ఉక్రెయిన్‌ను ఎగదోసి శాంతి స్థాపనకు గల అవకాశాలను చెడగొట్టింది అమెరికాయే.

ఇక్కడ మనం గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఒకటుంది. అమెరికాలోని మెజారిటీ ప్రజలు శాంతిని కోరుతున్నా, ఉక్రెయిన్ పాల్పడుతున్న దుందుడుకు చర్యలు అణుయుద్ధం జరిగే దిశగా పరిస్థితులను దిగజార్చుతున్నాయని ఆందోళన చెందుతున్నా, అమెరికా లోని ప్రధాన రాజకీయ పార్టీలు రెండూ, అటు రిపబ్లికన్లు, ఇటు డెమాక్రాట్లు నెతాన్యాహుకు, జెలెన్‌స్కీ కి ఆయుధాలను సరఫరా చేసే విషయంలో ఏకాభిప్రాయంతోటే ఉన్నాయి.

ఈ విధంగా మెజారిటీ ప్రజలు కోరుతున్నదానికి (వారిని పాలకులు ఎంతగా ప్రచారార్భాటంతో ముంచెత్తినప్పటికీ), పూర్తి భిన్నంగా అక్కడ పాలక పార్టీల ఆచరణ ఉండడం మనకి అన్ని పశ్చిమ సంపన్న దేశాలలోనూ కనిపిస్తుంది. కాని తక్కిన దేశాలలో కన్నా ఈ తేడా మనకు జర్మనీలో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. తక్కిన ఏ పశ్చిమ సంపన్న దేశాన్నీ ఇబ్బంది పెట్టనంత ఎక్కువగా ఉక్రెయిన్ యుద్ధం జర్మనీని ఇబ్బందులలో పడేసింది. తన ఇంధన అవసరాలకు పూర్తిగా రష్యా నుండి సరఫరా అయే సహజ వాయువు మీద జర్మనీ ఆధారపడి వుంది. యుద్ధాన్ని కారణంగా చూపి రష్యా మీద విధించిన ఆంక్షల ఫలితంగా ఆ సహజ వాయువుకు జర్మనీలో కొరత ఏర్పడింది. దానికి బదులుగా అమెరికా నుండి దిగుమతి చేసుకుంటున్న సహజ వాయువు బాగా ఖరీదు ఎక్కువ కావడంతో జర్మనీలో ఇంధన ధరలు విపరీతంగా పెరిగిపోయి అక్కడి కార్మికుల బతుకులను దెబ్బ తీస్తున్నాయి. అందుచేత తక్షణమే ఉక్రెయిన్-రష్యా నడుమ సాగుతున్న యుద్ధాన్ని నిలుపుచేయాలని ఆ కార్మికులు బలంగా కోరుతున్నారు. కాని, ఇటు జర్మనీలో అధికారంలో ఉన్న కూటమి (ఇందులో సోషల్ డెమాక్రాట్లు, ఫ్రీ డెమాక్రాట్లు, గ్రీన్స్ పార్టీ ఉన్నాయి) గాని, అటు ప్రతిపక్షంలో ఉన్న కూటమి (ఇందులో క్రిస్టియన్ డెమాక్రాట్లు, క్రిస్టియన్ సోషలిస్టులు ఉన్నారు) గాని శాంతియుత పరిష్కారం సాధించే విషయంలో ఏ పాటి శ్రద్ధనూ కనపరచడం లేదు. పైగా రష్యన్ సైన్యాలు జర్మనీ మీదకు మోహరించి వున్నాయని, ఎప్పుడైనా వచ్చి మీద పడవచ్చునని జర్మన్ ప్రజల్లో భయాందోళనలు రెచ్చగొట్టే



ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి రష్యా సరిహద్దుల మీద లిథువానియా దగ్గర జర్మనీ సైన్యాలే మోహరించి వున్నాయి!

ఎలాగైనా యుద్ధానికి ముగింపు పలకాలన్న ఆతృతతో ఉన్న జర్మన్ కార్మికులు ఇప్పుడు నయా ఫాసిస్టు పార్టీ అయిన ఎఎఫ్‌డి కి అనుకూలంగా మారుతున్నారు. ఆ పార్టీ తాను యుద్ధానికి వ్యతిరేకమని ప్రస్తుతానికి అంటోంది. కాని ఒకసారి అధికారానికి గనుక సమీపంగా వస్తే అది తన హామీలను గాలికొదిలేస్తుందని అందరికీ తెలుసు. ఆ పార్టీతోబాటు జర్మన్ కార్మికులు సహ్రా వేజెన్‌నెక్ట్ నాయకత్వం లోని నయా లెఫ్ట్ పార్టీ వైపు కూడా మొగ్గు చూపుతున్నారు. ఈ పార్టీ తన మాతృ సంస్థ డై లింక్ అనే లెఫ్ట్ పార్టీ నుండి చీలిపోయింది. యుద్ధం విషయంలో తలెత్తిన భేదాభిప్రాయం కారణంగానే ఆ చీలిక ఏర్పడింది. గాజాలో కొనసాగుతున్న మారణ కాండ విషయంలో కూడా జర్మనీలో ఇదే పరిస్థితి ఉంది. ప్రజానీకం అందరూ ఇజ్రాయిల్ దురాగతాన్ని వ్యతిరేకిస్తుంటే, జర్మన్ ప్రభుత్వం మాత్రం ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా జరిగే ప్రదర్శనలను, సభలను నిషేధించింది. అటువంటి కార్యకలాపాలు యూదు వ్యతిరేకతను వ్యక్తం చేస్తాయనే సాకుతో ఆ నిషేధాలను అమలు చేస్తోంది. యానిస్ వరూఫకిస్ వంటి ప్రముఖ అంతర్జాతీయ మేధావులు వక్తలుగా హాజరవుతున్న ఒక సదస్సును జర్మన్ ప్రభుత్వం భగం చేసింది. ఇజ్రాయిల్ దురాగతాలను ఖండించే కార్యక్రమాలను అడ్డుకోడానికి "యూదు వ్యతిరేకత" అనే సాకును చూపించడం ఇప్పుడు అన్ని పశ్చిమ సంపన్న దేశాలకూ మామూలైపోయింది. బ్రిటన్ లో ఒకప్పుడు లేబర్ పార్టీ నాయకుడుగా ఉన్న జెరెమీ కోర్బిన్‌ను ఆ పార్టీ నుండి బైటకు వెళ్ళగొట్టడానికి కూడా అతగాడు "యూదు వ్యతిరేకత"ను రెచ్చగొడుతున్నాడనే సాకునే చూపించారు. నిజానికి అతడు బాధిత పాలస్తీనా ప్రజానీకానికి అండగా నిలబడ్డాడు. అమెరికాలో వివిధ యూనివర్సిటీల క్యాంపస్‌లలో ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా విస్తృతంగా చెలరేగుతున్న నిరసనలను అణచివేయడానికి కూడా ఈ "యూదు వ్యతిరేకత"నే సాకుగా చూపిస్తున్నారు. ఈ విధంగా ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కి వ్యవహరించడం అనేది తేలికగా జరగాలంటే యుద్ధం, శాంతి వంటి ప్రధాన సమస్యలకు రాజకీయ చర్చలలో చోటు లేకుండా చేయడం ఒక మార్గంగా పాలక పార్టీలు ఎంచుకున్నాయి. త్వరలో అమెరికాలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఇటు కమలా హారిస్, అటు డొనాల్డ్ ట్రంప్, ఇద్దరూ ఇజ్రాయిల్ కు ఆయుధాల సరఫరాకు అనుకూలమే. అందుచేత అధ్యక్ష ఎన్నికల సందర్భంగా జరిగే చర్చల్లో గాని, ప్రచారంలో గాని యుద్ధం, శాంతి వంటి ప్రధానమైన అంశం అసలు ఎక్కడా కనిపించదు. వారిద్దరికీ అంగీకారం కుదరని ఇతర, అప్రధాన అంశాల మీద చర్చ, వాదప్రతివాదాలు నడుస్తాయి కాని ప్రజలందరినీ కలవర పరుస్తున్న ముఖ్యమైన సమస్య మాత్రం ఎక్కడా కనిపించదు.

ఇజ్రాయిల్ దూకుడుకు అమెరికన్ రాజకీయ పార్టీల నుండి ఇంత మద్దతు లభించడానికి ఒక కారణం ఆ పార్టీలకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి ఉదారంగా విరాళాలు లభించడమే. ఆగస్టు 21న డెల్ఫీ ఇనీషియేటివ్ అనే పత్రిక వెల్లడించిన ప్రకారం, ఇటీవల బ్రిటన్‌లో జరిగిన ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టిన కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోని సగం మందికి పైగా మంత్రులకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి భారీగా విరాళాలు ముట్టాయి. ఆ సహాయంతోటే వారు అధికారంలోకి రాగలిగారు. అదే పత్రిక, అదే రోజున వెల్లడించిన మరొక అంశంల ఏమంటే బ్రిటిష్ పార్లమెంట్‌లో ఉన్న కన్సర్వేటివ్ పార్టీ (ప్రతిపక్షం)లోని ఎంపీ లలో మూడో వంతుకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి విరాళాలు అందాయి. అంటే ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి ఇటు పాలక పక్షానికి, అటు ప్రతిపక్షానికి కూడా విరాళాలు అందుతున్నాయి! అందుచేతనే ఇరుపక్షాలూ ఇజ్రాయిల్‌ను సమర్థిస్తున్నాయి. ఇంకొక పక్క పాలస్తీనాను సమర్థించేవారి గతి ఏమౌతుందో తెలియడానికి రెండు ఉదాహరణలు ఉన్నాయి. అమెరికన్ పార్లమెంటులో (అమెరికన్ కాంగ్రెస్) సభ్యులుగా ఉన్న జమాల్ బౌమన్, కోరీ బుష్ అనే ఇద్దరు నల్లజాతి ప్రతినిధులు పాలస్తీనాకు అనుకూలంగా వైఖరి అవలంబించి ఇజ్రాయిల్ దురాగతాలను తీవ్రంగా విమర్శించారు. ఇద్దరూ అభ్యుదయవాదులే. ఇజ్రాయిల్‌కు అనుకూలంగా వ్యవహరించే ఒక సంస్థ ఎ.ఐ.పి.ఎ.సి (అమెరికన్-ఇజ్రాయిల్ పబ్లిక్ అఫైర్స్ కమిటీ) జోక్యం చేసుకుని కోట్ల డాలర్లను కుమ్మరించి వారిద్దరినీ ఎన్నికలలో ఓడించేందుకు ప్రయత్నించింది. బౌమన్‌ని ఓడించడం కోసం ఒక కోటి డెబ్భై లక్షల డాలర్లు, కోరీ బుష్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన ప్రకటనలకు 90 లక్షల డాలర్లు ఈ సంస్థ ఖర్చు చేసినట్టు ఆగస్టు 31న డెల్ఫీ ఇనీషియేటివ్ పత్రిక బైటపెట్టింది. ఐతే కోరీ బుష్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన ప్రకటనలలో గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాగతాల గురించి నేరుగా ప్రస్తావించలేదు. దాంతో వారి ప్రయత్నం ఫలించలేదు. ఈ వివరాలన్నీ చూస్తే పశ్చిమ సంపన్న దేశాల ప్రభుత్వాలు, ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజాభిమతానికి వ్యతిరేకంగా యుద్ధం, శాంతి వంటి ప్రధాన అంశాలమీద సైతం వ్యవహరించగలుగుతున్నాయి అన్నది స్పష్టం అవుతోంది. దాని వెనుక కొన్ని లాబీల, స్వప్రయోజనపరుల భారీ విరాళాలు ఉన్నాయి.

# జీవితం అమూల్యమైనది

## 1వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్.జి.మహేంద్ర కుమార్ రెడ్డి








**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** జీవితం అమూల్యమైనదని 1వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్.జి.మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. బాగ్ లింగంపల్లి లోని ముస్లిం మైనార్టీల గురుకుల పాఠశాలలో ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ జీవితం ఒక ప్రయాణం లాంటిది న్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో సమస్యల్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. కానీ, ఎప్పుడూ ఆశావాదంగా ఉండాలని కోరారు.ఏదైనా సమస్య వస్తే, స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా గురువులను సంప్రదించాలన్నారు. 35% యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు చాలా తెలివైన వారని, ఏదైనా సాధించగలరన్నారు. కలలను సాకారం చేసుకోవాలంటే కష్టపడాలని చెప్పారు. మీపై నమ్మకం ఉంచాలన్నారు.విద్యార్థులు ఆత్మహత్యల వ్యాసరచన పోటీలో గెలిచిన వారికి బహుమతులను, పుస్తకాలు ,సర్టిఫికెట్ లను డా.మహేంద్ర కుమార్ రెడ్డి, లయన్స్ అంజయ్య, జి.కృష్ణవేణి, కె.వాణిశ్రీ, పి.స్వరుపారాణి,డా.హిప్నో పద్మా కమలాకర్ అందజేసారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ ఏ సమస్య అయినా తాత్కాలికమే కానీ, ఆత్మహత్య శాశ్వత పరిష్కారం కాదన్నారు.ఆత్మహత్యలు సమాజంలో తీవ్రమైన సమస్యగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఆత్మహత్య గురించి ఆలోచిస్తున్నప్పుడు లేదా తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ముఖ్యమని తెలిపారు. కౌన్సెలింగ్, థెరపీ, లేదా స్నేహితులు, కుటుంబ సభ్యులతో మాట్లాడడం ద్వారా ఊరట పొందవచ్చునని చెప్పారు. మనసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని తెలిపారు. ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేకమైన గుణాలు ఉంటాయని వాటిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో బేటీ పఢావో పథకానికి కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది దానిలో కొంత భాగమైనా స్కూల్ , కళాశాల లో సైకాలజిస్ట్ లను నియమించడానికి ఖర్చు చేస్తే లైంగిక వేధింపులు, ఆత్మహత్యలు తగ్గుతాయని చెప్పారు.లయన్ అంజయ్య మాట్లాడుతూ ఇతరులతో పోల్చుకోవడం మంచిది కాదు,ఎలాంటి లాభం ఉండదని తెలిపారు. మనతోనే మనం పోల్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమాలో స్కూల్ ప్రిన్సిపాల్ కె.వాణిశ్రీ వందన సమర్పణ చేశారు.




## పొరపాటున కూడా ఈ 5 వస్తువులు దానం ఇవ్వకూడదు..!



హిందూ మతంలో దానాన్ని చాలా గొప్పగా పరిగణిస్తారు. దానం చేయడం వల్ల పేదవారికి సహాయం చేయడమే కాకుండా, దాతకు పుణ్యం లభిస్తుంది. దానం చేయడం వల్ల మనసులో పరోపకార భావాలు, దయ పెరుగుతాయి. ఇది మానసిక ప్రశాంతత, సంతృప్తిని అందిస్తుంది. దానం చేయడం వల్ల గ్రహ దోషాలు కూడా తొలగిపోయి జీవితంలో సుఖసంతోషాలు లభిస్తాయి. అయితే దానం చేసేటప్పుడు విచక్షణను కలిగి ఉండాలి. ఈ కింది 5 వస్తువులు దానం చేయడం మంచిది కాదట. ఒకవేళ వాటిని దానం చేస్తే వాటికి ప్రతిఫలం అనుభవించాల్సి వస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

**చీపురు :** ఇంట్లోని మురికిని శుభ్రం చేయడానికి చీపురును ఉపయోగిస్తారు. చీపురు ఇంటిలోని లక్ష్మి దేవతతో కూడా పరిగణిస్తారు. కాబట్టి చీపురు దానం చేయడం అశుభం. ఇలా చేయడం వల్ల దాత ఇంట్లోకి నెగెటివ్ ఎనర్జీ రావడమే కాకుండా ఇంట్లో ఆర్థిక సమస్యలు కూడా వస్తాయట.

**పాత ఆహారం :** తరచుగా ప్రజలు కొంత ఆహారం మిగిలిపోతే దాన్ని దానిని దానం చేస్తారు. కానీ మిగిలిన ఆహారం లేదా చద్ది ఆహారం దానం చేయడం వల్ల దాన ఫలం లభించదు. ఆహారాన్ని దానం చేయాలనుంకే తాజాగా, శుభ్రమైన ఆహారాన్ని మాత్రమే దానం చేయాలి.

**వాడిన నూనె :** జాతకంలో శని దోషం ఉన్న వ్యక్తికి నూనె దానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అయితే ఈ నూనె ఎప్పుడూ చెడిపోకూడదు. ముందే వాడి ఉండకూడదు. కాబట్టి పొరపాటున కూడా వాడిన నూనెను దానం చేయకూడదు.

**పాత్రలు :** శాస్త్రాల ప్రకారం స్టీల్ పాత్రలను ఎప్పుడూ దానం చేయకూడదు. స్టీలు పాత్రలు దానం చేయడం వల్ల ఇంట్లో సంతోషం శాంతి పోతాయి. నమ్మకాల ప్రకారం పాత్రలను దానం చేయడం వల్ల బలంగా ఉన్న వ్యాపారాలు కూడా దెబ్బతింటాయట.

**పదునైన వస్తువులు :** కత్తి, కత్తెర వంటి పదునైన లేదా కోణాల వస్తువులను దానం చేయకూడదు. ఇలా చేయడం వల్ల దాతకు, గ్రహీత మధ్య విభేదాలు ఏర్పడవచ్చు. పదునైన వస్తువులను దానం చేయడం వల్ల ఇంట్లో కలహాలు ఏర్పడతాయని శాస్త్రాలలో కూడా వివరించబడింది.

# విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని అమలాపురంలో రాస్తారకో




**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అమలాపురం గడియారం స్తంభం వద్ద మంగవారం రాస్తారకో చేశారు.ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్షులు జి.దుర్గా ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు ,కౌలురైతు జిల్లా ప్రధాన కార్యదర్శి పీతల రామచంద్రరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షులు మా ఊరి భాస్కరరావు మాట్లాడుతూ9వేల కోట్ల పెట్టుబడికి 58 వేల కోట్ల డివిడెండ్ చెల్లించిన విశాఖ ఉక్కు పరిశ్రమను దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఇందులో భాగంగానే బ్లాస్ట్ ఫర్నేస్ రెండింటిని ఉద్దేశపూర్వకంగా మూసివేశరని, 75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం నుండి 30 లక్షల టన్నులకు స్టీల్ ఉత్పత్తి పడిపోనుందని తెలిపారు. దీంతో అనివార్యంగా నష్టాలలోకి విశాఖఉక్కును నెట్టాలని బీజేపీ మోడీ ప్రభుత్భం భావిస్తోందని, రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు బలంపై ఆధారపడి నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిచేసి విశాఖఉక్కు ప్రేవేటి కరణ ఉపసంహరణ ప్రకటనను కూటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేయించాలని డిమాండ్ చేశారు. సొంత ఘనులు విశాఖఉక్కుకు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో, 64 ఎంపీల రాజీనా మాలతో, 32 వేల ఎకరాల రైతుల భూమిని సేకరించి నిర్మించుకున్న విశాఖ ఉక్కును వదులుకోవ డానికి రాష్ట్రాల్లో ప్రజలు సిద్ధంగాలేరని, అవసరమైతే మరో అంతిమ పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో అంగన్వాడి నాయకులుపార్వతి, రత్నకు మారి, దైవ కృప, కనకదుర్గ, వెంకటరమణ, ఆశ నాయకులు భువనేశ్వరి, వ్యవసాయకార్మిక నాయకులు శ్రీను, తాడి శ్రీరామ మూర్తి, సీఐటీయూ నాయకులు మోహనరావు, సాధనాల శ్రీనివాసరావు, బెండపూడి రాయుడు, చిక్కం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ సెప్టెంబర్/11/2024

www.viswamvoice.com






# మోడీని నమ్మే పరిస్థితి లేదు



- 2029 ఎన్నికల్లో రాహుల్ ప్రధాని కావడం ఖాయం
- కాంగ్రెస్ కి పూర్వ వైభవం తెస్తా
- ఏపీకి షర్మిల సీఎం కావడం ఖాయం
- జగన్ రాజకీయాల నుంచి తప్పుకోవడం మేలు
- వైకాపా ఖాళీ అవ్వడం ఖాయం
- త్వరలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు.
- జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృషి చేస్తాం
- జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టి.కె విశ్వేశ్వరరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఎన్డీయేకి పోటీగా ఇండియా కూటమి ఎదుగుతోందని, 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి తెలిపారు.పులి మేక కథలో మాదిరిగా ప్రధాని మోడీని ప్రజలు రెండుసార్లు నమ్మారని, మూడవసారి నమ్మాలా వద్దా అనే డైలమాలో బొటాబొటీ మెజార్టీ ఇచ్చారని , ఇక నాల్గవసారి ఎట్టి పరిస్థితుల్లో నమ్మబోతారని ఆయన పేర్కొన్నారు. పేపర్ మిల్ మెయిన్ గేట్ ఎదురుగా గల శ్రీ కృష్ణ సాయి కళ్యాణ మండపంలో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం వెనక్కి తెచ్చి, ప్రజల ఖాతాల్లో 15లక్షల రూపాయల చొప్పున వేస్తానని చెప్పిన మోడీ మాట నిలబెట్టుకోలేదని, అలాగే రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో మోడీని నమ్మే పరిస్థితి లేదని ఆయన పేర్కొంటూ, వచ్చే ఎన్నికల్లో రాహుల్ ప్రధాని కావడం ఖాయమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి జగన్ అడగలేదని, చంద్రబాబు కూడా అడగడం లేదని విశ్వేశ్వర రెడ్డి పేర్కొంటూ, అందుకే ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. పోలవరం ను ఏటీఎం గా చంద్రబాబు వాడుతున్నట్లు ప్రధాని మోడీ స్వయంగా చెప్పారని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రాభివృద్ధికోసం కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నిజమైన వారసురాలు వైఎస్ షర్మిల అని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాగ్రెస్ విజయం సాధించి, షర్మిల సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఎవరి మాటా వినే తత్త్వం జగన్ కి లేదని అందుకే ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేక పూర్తిగా వైఫల్యం చెందారని, అందుకే ప్రజలు ఘోరంగా ఓడించారని, కనీసం




ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు. జగన్ ఇక రాజకీయాల నుంచి తప్పుకుని పారిశ్రామిక వేత్తగా ఎదగాలని ఆయన సూచించారు. ఎందుకంటే పరిపాలన చేయడం జగన్ కి చేతకాదని, ధనసంపాదనలో మాత్రం రాణించగలరని అందుకే వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో దృష్టిపెడితే,అంబానీ, అదానీ మాదిరిగా ఎదిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా తనను నియమించడం పట్ల విశ్వేశ్వర రెడ్డి ఆనందం వ్యక్తంచేస్తూ, ఏ ఐ సిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోకసభలో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు అలాగే పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కాంగ్రెస్ వాదులందరినీ పార్టీవైపు ఆకర్షించి పార్టీకి పూర్వ వైభవం తెస్తానని ఆయన ప్రకటించారు. గతంలో జై సమైక్యాంధ్ర పార్టీ పెట్టడం వలన కాంగ్రెస్ వాళ్ళు అటువైపు వెళ్లారని, ఆతర్వాత జగన్ పార్టీ లోకి వెళ్లిపోయారని ఆయన పేర్కొంటూ, ఇప్పుడు జగన్ పై ఆశలు పూర్తిగా తొలగిపోయాయని, అందుచేత కాంగ్రెస్ పుంజు కుంటుందని ఆయన అన్నారు. అక్టోబర్ 5వ తేదీ ఉదయం మున్సిపల్ కాలనీలో ఉన్న తన భవనంలో జిల్లా కాంగ్రెస్ ఆఫీసు ప్రారంభిస్తానని, ప్రతిరోజూ ఉదయం 10నుంచి ఒంటిగంట వరకు అందరికీ అందుబాటులో ఉంటానని విశ్వేశ్వర రెడ్డి చెప్పారు. చిన్న చిన్న సమావేశాలు, మీడియా సమావేశాలు అక్కడే జరుగుతాయన్నారు. నెలకొకసారి జిల్లా కాంగ్రెస్ సమావేశం కృష్ణసాయి కళ్యాణ మండపంలో జరుగుతుందని తెలిపారు. పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ తనను పిసిసి కార్యవర్గంలోకి తీసుకోవడంతో పాటు జిల్లాలో ఐదుగురికి మంచి స్థానం ఇవ్వడం అభినందనీయమన్నారు. విశ్వేశ్వర రెడ్డి సారధ్యంలో జిల్లా కాంగ్రెస్ పూర్వ వైభవం సంతరించుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు. పిసిసి ప్రధాన కార్యదర్శి అరిగెల అరుణ కుమారి మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి సర్పంచ్ గా ఎన్నికైన తాను కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్నానని, రెండుసార్లు కొవ్వూరు అసెంబ్లీకి పోటీచేశానని ఆమె గుర్తుచేస్తూ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఇచ్చిన అవకాశాన్ని పార్టీ పురోభివృద్ధికి వినియోగించానని చెప్పారు. పార్టీ ఏ బాధ్యత అప్పగిస్తే అది చిత్తశుద్ధితో చేస్తానన్నారు. విశ్వేశ్వర రెడ్డి నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పూర్వవైభవం సంతరించుకుంటుందని ఆమె పేర్కొన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ డా శైలజానాథ్ తనను సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా నియమిస్తే, తర్వాత గిడుగు రుద్రరాజు, ఇప్పుడు షర్మిల కూడా తనను అదే పదవిలో నియమించారని, మూడవసారి సిటీ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమితులైనందుకు ఆనందంగా ఉందని, నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ విజయం కోసం పనిచేస్తామని అందరూ ప్రమాణం చేసారు. అనంతరం విశ్వేశ్వర రెడ్డిని పలువురు పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. బెజవాడ రంగారావు, దేవత సుధాకర్,పట్నాల శ్రీనివాసు, కిషోర్ కుమార్ జైన్, అబ్దుల్లా షరీఫ్, కాటం రవి, తదితరులు పాల్గొన్నారు.



బాల గణపతి విద్యార్థి స్వామివారిని దర్శించుకున్న

## బి.జె.పి.జిల్లా అధ్యక్షులు

**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
అమలాపురం దుడ్డు వారి అగ్రహారం స్థాపితం 1964 నుండి వేంచేసి ఉన్న కోర్కెలు తీర్చేవాడు పేరు ప్రఖ్యాత పొందిన 60 ఏళ్లుగా దుడ్డు వారి అగ్రహారం టెలిఫోన్ ఎక్స్ చేంజ్ నందు ఉన్న మండపాన్ని బాల గణపతి విద్యార్థి స్వామివారిని దర్శించుకున్న భారతీయ జనతా పార్టీ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ అధ్యక్షులు , ఏపీ రాష్ట్ర మాజీ అల్డా పశు గణాభివృద్ధి చైర్మన్ యాళ్ళ వెంకట రామ మోహన్ రావు దొరబాబు స్వామివారిని దర్శించుకుని కోనసీమ ప్రజలందరూ సంతోషాలతో పాడి పంటలతో , అష్ట ఐశ్వర్యాలతో కలిగి ఉండా లని స్వామి వారిని కోరుకున్నారు . అనంతరం పండితులు జయంతి శివ వేదమంత్రాలతో ఆశీర్వాదం తో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, పాలూరి సత్యానందం తదితరులు దొరబాబు వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు యల్లమిల్లి ఆజాద్ నాగ సుధా కొండలరావు (కొండ) అడబాల బుజ్జి , గారపాటి శ్రీను, జయంతి శ్రీ కాంత్ (పాల్) తదితరులు పాల్గొన్నారు.

లంక గ్రామాల్లో ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ అర్.మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడి కుదురు గోదావరి నది వరద హెచ్చరికలు నేపథ్యంలో లంక గ్రామ వాసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మామిడికుదురు- అప్పన పల్లి మార్గమధ్యంలో ఉన్న కాజ్వే వద్ద వరద ప్రవాహ స్థితిగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలో కాజు వేను పూర్తిగా మూసివేసి ప్రక్కనే ఉన్న నూతనంగా నిర్మించిన వంతెన పై ట్రాఫిక్ ను మళ్ళించాలని ఆదేశించారు. ఆవాసాల వారీగా రూపకల్పన చేస్తున్న మ్యాపింగ్ ప్రక్రియలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు మరింత పారదర్శకంగా ఉండే విధంగా పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి కేశవర్ధన రెడ్డి తాసిల్దార్ బి మృత్యుంజ యరావు ఆర్ ఐఎంవి ఆలీ, జడ్పిటిసి కె ఆంజనేయులు అప్పన పల్లి సర్పంచ్ గేద్దం మంగా లక్ష్మి, పాసర్లపూడి సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధులు ప్రబలే ప్రమాదం

అప్రమత్తంగా ఉండాలి... 4వ వార్డులో వైద్య శిబిరం

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండపేట 4 వార్డు కౌన్సిలర్ గుండు రామతులసి తాతరాజు పేర్కొన్నారు.గత కొద్దిరోజులుగా వాతావరణంలో మార్పులు కారణంగా పట్టణ వ్యాప్తంగా అధికశాతం ప్రజలు జ్వరాల భారిన పడి ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దృష్టి సారించి పలు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఈ క్రమంలో మంగళవారం స్థానిక 4 వ వార్డు సాయిబాబా ఆలయం సమీపంలో వార్డు కౌన్సిలర్ గుండు రామతులసి తాతరాజు నేతృత్వంలో వైద్య శిబిరం నిర్వహించారు. వార్డు ప్రజలు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు. ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది వారికి మందులు పంపిణీ చేసి సీజనల్ జ్వరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీలు మధురిక, విజయ, ఆశా వర్కర్లు నాగమణి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సురుచి సాయం రూ 20 లక్షలు

ఒక్కరోజు అమ్మకాలు విరాళం... డిప్యూటీ సీఎం పవన్‌కు అందజేత




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయ కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి తాపేశ్వరం సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు రు 20 లక్షల విరాళాన్ని అందజేశారు. మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి ఆ మొత్తానికి డ్రాఫ్ట్ ను అందజేశారు.కృష్ణకు గోదావరి సాయం పేరిట ఇస్తున్న ఈ విరాళం వెనుక గోదావరి ప్రజలు, తమ సిబ్బంది కూడా వున్నారని మల్లిబాబు ఆయనకు తెలిపారు.వరద బాధితులకు సహాయాన్ని అందించేందుకు సురుచి ఫుడ్స్ తాపేశ్వరం, కాకినాడ, రాజమహేంద్రవరం, మండపేటలలోని 7 బ్రాంచీలలో సెప్టెంబర్ 9వతేదీ ఆదివారం చేసిన అమ్మకం మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి అందించేందుకు సురుచి ఫుడ్స్ చేపట్టిన 'నేను సైతం కార్యక్రమంతో ఈ డబ్బును సమకూర్చామని ఆయన పవన్ కళ్యాణ్ కు చెప్పారు. తమ 7 బ్రాంచీల ఆదివారం నాటి అమ్మకం మొత్తం రు 16 లక్షల 90 వేల 584లు కాగా, తమ అన్ని బ్రాంచీల సిబ్బంది ఒకరోజు వేతనాన్ని మొత్తం రు 2 లక్షల 36 వేలను తమ వంతు విరాళంగా ఇచ్చారని పేర్కొన్నారు. ఆ సొమ్ముకు మరికొంత కలిపి మొత్తం రు 20 లక్షలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందిస్తున్నామని మల్లిబాబు పవన్ కళ్యాణ్ కు వివరించారు . తాము గతంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఇలాగే సహాయాలను అందిస్తూ వచ్చామని ఆయన పవన్ కళ్యాణ్ కు చెప్పారు. సురుచి సామాజిక సేవలను గురించి తాను కూడా విని వున్నానని పవన్ కళ్యాణ్ చెప్పారు. సీఎం సహాయనిధికి ఇచ్చే విరాళంలో గోదావరి ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించిన మల్లిబాబు ఆలోచనను ఆయన ఎంతో అభినందించారు. ఈ సందర్భంగా మల్లిబాబు పవన్ కళ్యాణ్ కు శాలువా కప్పి సత్కరించి 5 కేజీల సురుచి లడ్డు బహూకరించారు. ఆయన వెంట సురుచి పిఆర్ఓ వర్మ ఉన్నారు. అనంతరం మల్లిబాబు మీడియాతో మాట్లాడుతూ, ఆదివారం సురుచిలో కొనుగోలు చేసిన ప్రతి రూపాయి ముఖ్యమంత్రి సహాయనిధికి అందిస్తామని తాము ఇచ్చిన పిలుపుకు అనేకమంది స్పందించి, రోజంతా వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా తమ బ్రాంచీలలో "నేను సైతం" అంటూ కొనుగోళ్లు చేశారని చెబుతూ, వారికి తన కృతజ్ఞతలను తెలియజేసారు.



ఆదివాసులకు మౌలిక

## సౌకర్యాలు కల్పన


**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్**
పీఎం జన్ మన్ కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ తెగల కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతాల్లో త్రాగునీరు మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం పక్కా గృహాలు రోడ్డు నిర్మాణం పిల్లలకు విద్యా సౌకర్యం తదితర కనీస మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని టీ కనకరాజు అన్నారు. మండపేట హౌసింగ్ కార్పొరేషన్ ఏఈగా బాధ్యతలు స్వీకరిస్తున్న మూర్తి, మండపేట జేఈఈ అధికారిగా పనిచేస్తున్న వారు, గొల్లలగుంట సచివాలయంలో ఇన్చార్జ్ అడ్మిన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎల్.దొరబాబు మరియు ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్, వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీస్, ఏమిటి సెక్రటరీస్, వీఆర్వో, మెప్మా అధికారి ఇతర సచివాలయం సిబ్బందులు ఆర్పీలు అధ్యక్షతన జన జాతి ఆదివాసి న్యాయ మహాబియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారి సమస్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నలుగురు ముద్దాయిలు అరెస్ట్

21 కేసుల్లోని సుమారు కోటికి పైగా సొత్తు స్వాధీనం

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




**కాకినాడక్రైమ్, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరిగిన 21 ఇంటి దొంగతనాలు, నేరాలకు సంబంధించి వివిధ కేసుల్లో దొంగతనం కాబడిన 84 లక్షల విలువ చేసే 1200 గ్రాముల బంగారం, సుమారు 10 లక్షల విలువ చేసే 11 కిలోల వెండి, ఒక మోటార్ సైకిల్ను సుమారుగా కోటికి పైబడిన సొత్తును సర్పవరం ఇన్స్పెక్టర్ పెద్దిరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సీసీఎస్ ఎస్ఐ వినయ ప్రతాప్ వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరాలను ఛేదించి వారిని అరెస్టు చేశారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి ఆ వివరాలను వెల్లడించారు. దీనికి సంబంధించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ దొంగతనాలు టేకుమూడి శ్రీకాంత్, వల్లి లక్ష్మణ్ కుమార్ అనే పాత ముద్దాయిలు కాకినాడ పట్టణం, ఇంద్రపాలెం, తిమ్మాపురం, సామర్లకోట, పెద్దాపురంలలో పగలు ఇంటి బయట తాళాలు వేసిన ఇళ్ళను గుర్తించడానికి పగటి పూట తిరుగుతూ రాత్రి సమయంలో సదరు ఇళ్ళలోకి దూకి , తలుపులు , తాళాలు బద్దలు కొట్టి దొంగతనాలు చేస్తూ సదరు దొంగిలించిన సొత్తును గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయించి సదరు సొమ్ములను జల్సాలు చేసేవారని ఎస్పీ చెప్పారు. ప్రధాన ముద్దాయిలను సోమవారం సర్పవరం గ్రామ శివారు భవన్నారాయణ స్వామి గుడి సమీపములో ఉన్నారని రాబడిన సమాచారం మేరకు గుర్తించి అరెస్ట్ చేసి వారి నుంచి దొంగిలించిన సొత్తును, మోటార్ సైకిల్ను స్వాధీన పరుచుకొని వారిచ్చిన సమాచారంపై దొంగ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలను రిమాండ్కు తరలించామని చెప్పారు. ఇటీవల కాలంలో దొంగ సొత్తును పెద్ద ఎత్తున రికవరీ చేయటం ఇదేనని చెప్పారు. వీరిని పట్టుకొని రికవరీ చేయటంలో పత్యేక కృషి చేసిన అడిషనల్ ఎస్పి (పరిపాలన) ఎన్జెవి భాస్కర రావు, కాకినాడ ఎస్డిపిఓ రఘువీర్ విష్ణు, ఎస్బి డీఎస్పీ సిహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు, సర్పవరం ఇన్స్పెక్టర్ బి పెద్ది రాజు, క్రైమ్ ఇన్స్పెక్టర్ వి కృష్ణ , సర్పవరం సబ్- ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ మూర్తి , క్రైమ్ సబ్- ఇన్స్పెక్టర్ వినయ్ ప్రతాప్లను, సర్పవరం సిబ్బంది ఏఎస్ఐ బలరాం, హెడ్ కానిస్టేబుల్స్ సత్తిబాబు, రాజు, గణేష్, పిసిలు వెంకట రత్నం, క్రైమ్ సిబ్బంది గోవిందరావు, ధనరాజు సత్యమూర్తి, చిన్న, వర్మ, మౌళి, నాయుడు, ఐటి కోర్ పిసి స్వామిలను ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పత్యేకంగా వారిని అభినందిచారు.





## జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్‌కు బర్త్ డే శుభాకాంక్షలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌కు బర్త్ డే శుభా కాంక్షలు తెలిపిన విశ్వం వాయిస్ రిపోర్టర్ కె వెంకటేష్.. అర్ మహేష్‌కుమార్ డాక్టర్ బి.అర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌గా భాద్యతలు స్వీకరించినప్పటి నుండి తనదైన శైలిలో కష్టపడుతూ తన విది నిర్వహణలో చిన్నపాటి లోపం కూడా లేకుండా చూడాలని ఆయన విది నిర్వహణ సమయంలో ప్రజలు అందరూ ఏ విధమైన ఇబ్బందులూ పడకుండా చూడాలని ప్రతి సమస్యని చాలా చాకచక్యంగా పరిస్కరించడమే కాకుండా అభివృద్దే లక్ష్యంగా తన తోటి అధికారులతో కూడా పని చేయిస్తూ తనదైన మార్క్ ను చూపిస్తున్న మన జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్న విశ్వం వాయిస్ దిన పత్రిక ఏజమాన్యం మరియు డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ప్రజానికం.

## డెంగ్యూ మలేరియాలపై అవగాహన.. ఇంటింటికి ప్రచారం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో డెంగ్యూ మలేరియా జ్వరాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటికి ప్రచారం చేస్తూ దోమలు రాకుండా అంటు వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా మురుగునీరు మురుగునీరు చేరకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి గృహిణి జాగ్రత్తలు తీసుకోవాలి అని పొడగట్లపల్లి గ్రామపంచాయతీ ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి ఆరోగ్యం కాపాడుకోవాలి అని ప్రచారం చేస్తున్నారు జ్వరము అనారోగ్య సమస్యలకు వెంటనే ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని వారు ప్రచారం నిర్వహించారు

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్సాశిబిరం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం, రాపాక గ్రామాల్లో రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్.జి.ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరంలో పాల్గొని ఆవులు మరియు గేదెలకు అవసరమైన మందులను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి అందజేసారు.అనంతరం గోపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులను ఆస్పత్రికి చేర్చిన బోటు సిబ్బంది



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి గత కొన్ని రోజులుగా జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల నుండి అత్యవసరంగా అధికారులు బోటు ను ఏర్పాటు చేశారు. ఆ బోటులో పెద్ద సీతనపల్లి గ్రామానికి చెందిన మడివి లక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతుంది .అలాగే బొడ్రాయిగూడెం గ్రామానికి చెందిన పులి రాముడు అనే వ్యక్తికి ఫిట్స్, కీళ్ల నొప్పులు, బొడ్రాయి గూడెం గ్రామానికి చెందిన ముచ్చిక లక్ష్మయ్య వ్యక్తి కి కీళ్ల వాపులు తో అనారోగ్యంతో బాధపడుతున్నారు.వారిని ముకునూరు నుండి బోటుపై చింతూరు తీసుకొని వచ్చారు. బోటు నుండి 108 సిబ్బంది వినోద్ తో కలిసి చింతూరు కు చెందిన యర్రం కాశి,బోటు నిర్వాహకులు యర్రం నాగరాజు పేషెంట్లను స్ట్రెక్చర్ పై మోసుకుంటూ 108 వాహనంలోకి ఎక్కించి చింతూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# ఏలేరుకు అల్లూరి, విశాఖ, విజయనగరం నీటితోనే ముంపు

- ఏలేరు నుండి 27 క్యూసెక్కుల నీరు విడుదల
- ముందు జాగ్రత్తలతో ప్రాణ నష్టాన్ని నివారించాం
- విద్యుత్తు, బస్సు సౌకర్యాలను పునరుద్దరించాం
- ప్రత్తిపాడుకు సహాయక చర్యలు యధాతథం
- వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది
- అధికార్లు వరద నష్టం లెక్కలను తేల్చండి
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెల్లడి







**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గత 10 రోజుల నిరవధిక వర్షాలకు ఏర్పడిన వరద ప్రభావంతో జనజీవనం స్థంభించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న, యర్రవరం పునరావాస కేంద్రంలో తల దాచుకున్న బాధిత ప్రజానీకానికి ప్రభుత్వం, ఎన్.డి.ఏ. పార్టీ శ్రేణులు అందిస్తున్న సహాయక చర్యలను అవసరం అయినంత వరకూ యధావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం ఏలేశ్వరంలోని ఏలేరు జలాశయానికి అల్లూరి, విశాఖ, విజయనగరం జిల్లాల మిగులు వరద నీటితోనే ముంపు సంభవించిందని ఎమ్మెల్యే సూర్యప్రభ వెల్లడించారు. సోమవారం రాత్రి 10 గంటల నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు నిర్విరామంగా నియోజకవర్గంలోని వివిధ ముంపు గ్రామాల్లో ఆమె పర్యటించారు. మండల కేంద్రం ఏలేశ్వరంలోని ఏలేరు జలాశయం నుండి 27 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకి విడుదల చేసారు. నీటిని విడుదల చేసిన ఏలేరు గ్యాప్ నెంబర్ 3 ని అధికారులు, ఎన్.డి.ఏ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద పరిస్థితిని ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకొన్నారు. వరద జోరు తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఏలేరు జలాశయం నీరు విడుదలతో మండలంలోని అప్పన్నపాలెం వంతెనపై నుండి నీరు పారడంతో కాజ్ వే పూర్తిగా దెబ్బతింది. నాలుగు ఏళ్ల క్రితమే కూలిన ఈ వంతెనపై వాహనాలు రాకపోకలు కొనసాగక పోయి నప్పటికి పాదచారులు ఈ వంతెన పై రాకపోకలు కొనసాగించే వారు. వరద నీటి ఉధృతికి ఈ వంతెన పూర్తిగా మునిగి పోయింది. అంతే గాక వంతెనపై నుండి నీరు ప్రవహిస్తూ ఉండటంతో ఆ ప్రాంతాన్ని కూడా ఎమ్మెల్యే సత్యప్రభ పరిశీలించారు. వంతెనపై నుండి భారీగా నీరు ప్రవహిస్తూ ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రాకపోకలు కొనసాగ కుండా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ బృందాన్ని అనుసరించిన మీడియా ప్రతినిధులతో ఏలేరు కాల్వ గట్టుపై మాట్లాడారు. భౌగోళికంగా లోతట్టు ప్రాంతమైన ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఎగువన ఉన్న అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల కొండల ప్రాంతాల్లోని వర్షపు నీటితో బాటు, ఆ జిల్లాల్లోని అనుసంధాన నదీ జలాశయాల్లోని మిగులు నీరు కూడా ఏలేశ్వరం ఏలేరు జలాశయానికి చేరుతున్నదని ఎమ్మెల్యే వివరించారు. ఈ విధంగా మంగళవారం మధ్యాహ్నం సమయానికి జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 86.5 టిఎంసీల స్థాయికి చేరుకొందని, దీని నుంచి 27 క్యూసెక్కుల నీటిని దిగువకి విడుదల చేసి, ప్రమాదం పరిస్థితిని తగ్గించడానికి నీటి పారుదల శాఖ అధికారులు కృషి చేసారు అన్నారు. అయినప్పటికీ ఏలేరు పరివాహక ప్రాంతంలోని ఎర్రవరం గ్రామంలోని కొన్ని ప్రాంతాలు వరద నీటి ముంపునకు గురయ్యాయి అన్నారు. ఈ ప్రాంత బాధితులకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం ఏర్పాటు చేసి ఆహారం, తాగు నీరు అందించాం అన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీలోని అప్పన్నపాలెంలోని నాలుగేళ్లుగా పూర్తి స్థాయిలో వినియోగంలో లేని వంతెన పూర్తిగా నీట మునిగి పాదచారులు కూడా వెళ్ళకుండా ఇతర గ్రామాలతో సంబంధాలు తెగి పోయాయి అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించి, బడి పిల్లలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశాం అన్నారు. ఇక్కడ శాశ్వత వంతెన నిర్మాణానికి సమయం పడుతుందని, ఈ లోగా తాత్కాలిక కాలి బాట నైనా తక్షణం ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించాం అన్నారు. ఏలేరు మిగులు నీటి ఉధృతితో తిమ్మరాజు చెరువు పొంగి పొర్లే అవకాశాలు ఉన్నందున ఇసుక బస్తాలను వేసి చెరువు గట్టును పటిష్ట పరిచి పొర్లు నీటిని కట్టడి చేసాము అన్నారు. నియోజకవర్గంలోని వరదలకు ముందు జాగ్రత్తల చర్యలను తీసుకోడంతో ప్రాణ నష్టం సంభవించకుండా నివారించ గలిగాం అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన పంట, ఆస్తి నష్టాలను బేరీజు వేస్తూ నష్టం అంచనాల నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించామని ఎమ్మెల్యే సత్యప్రభ వెల్లడించారు. ఆ నివేదికను జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని, ప్రతీ వరద బాధితులనూ ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అంత వరకూ అవసరమైన ఆపన్నులకు సహాయక చర్యలను యధాతధంగా అందించాలని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను, ఎన్.డి.ఏ. శ్రేణులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశించారు.

## క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం

### - క్యాన్సర్ ర్యాలీని ప్రారంభించిన పీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(పియంపి అసోసియేషన్) తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎమ్ నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు క్యాన్సర్ పై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించుటకు రాష్ట్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు .ప్రతి మండలంలో పీఎంపీ సభ్యులు క్యాన్సర్ నియంత్రణకు కృషి చేయాలని కోరారు.ఈ ర్యాలీ ప్రెస్ క్లబ్ నుండి మొదలై దేవిచౌక్ మీదుగా సాగింది.ముందుగా జరిగిన సమావేశంలో రాజమండ్రి కి చెందిన డెల్టా హాస్పిటల్ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో జీవనశైలిలో మార్పులు, పర్యావరణ కాలుష్యం, మధ్యపానం, ధూమపానం వంటి అలవాట్లు వలన ఎక్కువగా క్యాన్సర్ కు గురవుతున్నారని, క్యాన్సర్ ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం అని అన్నారు.మరో వైద్యులు డాక్టర్ కె నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ఉండే గ్రామీణ వైద్యులు ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన కల్గి ప్రజలకు మేలైన వైద్య సేవలందించాలని సూచించారు.అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటి రాజు మాట్లాడుతూ ఈరోజు ప్రస్తుత జనాభాలో పదిమందిలో ఒకరు క్యాన్సర్ బారిన పడుతున్నారని,దీనిపై ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని,రాష్ట్రంలో 40 వేల నుంచి 70 వేల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని 50 వేల మంది చనిపోతున్నారని ప్రభుత్వ అంచనా అని అన్నారు. రాష్ట్ర స్థాయిలో చేసే ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ పై అవగాహన తో పాటు అపోహలు తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం, జిల్లా కోశాధికారి పీ చిన్ని, పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారి ఎమ్ జితేంద్ర, మండల కార్యదర్శి వై పవన్ కుమార్, కోశాధికారి డి నాగార్జున, కోరుకొండ మండల అధ్యక్షులు కుంచే వినోద్, కార్యదర్శి ఎస్ భాస్కర్, కోశాధికారి బీహెచ్ శివకుమార్, మాజీ కోశాధికారి జి లాజర్ లతో పాటు కేవీఎస్ విద్యాసంస్థల విద్యార్థినీలు సభ్యులు హాజరయ్యారు.అసోసియేషన్ తరుపున 5,000/-లు గోకవరం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి శివ మీడియా మిత్రులకు సహకారం అందించారు. అనంతరం వైద్యులను సభ్యులు సత్కరించారు.

## శ్రీరంగపట్నం పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రశాంతి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు కోరుకొండ మండలం శ్రీరంగపట్నం బురద కాలువ వరద ప్రాంతాల్లో పర్యటించి పునరావస కేంద్రాన్ని సందర్శించారు. సోమవారం రాత్రి పునరావాస కేంద్రంలో 31 మంది బాధితులకు బస ఏర్పాటు చేసి వారికి ఆహారాన్ని అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల బురదకాలువ పొంగడంతో శ్రీరంగపట్నంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి తక్షణం సహాయక చర్యలు చేపట్టవలసిందిగా ఆర్డీవో కేఎల్ శివజ్యోతి ని ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ కలిసి బయలుదేరి శ్రీరంగపట్నం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ నిర్వాసితులకు అందుతున్న భోజన సదుపాయాన్ని పరిశీలించి స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ పునరావాస కేంద్రంలోని వారికి అన్నివిధాల సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి మందులు, వైద్యులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కేఎల్ శివ జ్యోతి, తాహసిల్దార్ ఎస్. సుస్వాగతం, సర్పంచ్ మద్దాల పెద్దమ్మాజీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

### సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పలివెల డిమాండ్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం సిపిఐ ఎంఎల్ పార్టీ ఆఫీసులో పలివెల విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గతకొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు భీభత్సం సృష్టించాయన్నారు. దీంతో విజయవాడ అతలాకుటం అయ్యిందని సిపిఐ ఎంల్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పలివెల వీరబాబు అన్నారు.పలు ప్రాంతాలు నీటి లోనే మునిగి ఉన్నాయని, వరదలతో ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, వారందరికీ పరిహారం ఇవ్వాలని కోరారు. వరద పరివాహక ప్రాంతాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ముంపు ప్రాంతాల్లో నిరాశ్రయులకు అనేక పార్టీలు, సంస్థలు సహాయం అందిస్తున్నాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఇళ్లు కోల్పోయిన వారికి గృహ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సహాయం కొనసాగించాలని కోరారు. పంట నష్ట పరిహారాన్ని కూడా పెంచాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇప్పటికీ బాధితులు తిండి, వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని పలివెల ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, వరద బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపట్టవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి, నియోజవర్గ కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి , మండల కమిటీ సభ్యులు సిద్ది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో వంగలపూడిలో పౌష్టికాహార వారోత్సవాలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతా నగరం మండలం వంగలపూడి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె పెద్ద లక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవ కార్యక్రమం జరిగింది. బాలింతకు పెట్టే ఆహారం ఆమెకు బలాన్ని ఇచ్చేలా, బిడ్డకు సరిపోయినవన్నీ పోషకాలు అందించేలా ఉండాలని, తల్లి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే పాల ద్వారా పోషకాలు బిడ్డకు అంది పాపాయి చక్కగా ఎదుగుతుందని రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, బాలింతకు ప్రస్తావమయ్యాక కొన్ని రోజులు పాటు తేలికగా జీర్ణం అయ్యే బలమైన ఆహారం ఇవ్వాలని పెద్ద లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.పెద్దిలక్ష్మి, ఎస్. మణి, ఎస్ సత్య గౌరీ, ఎస్. వేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విశ్వం వాయిస్ రిపోర్టర్ ఆర్థిక సాయం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల విజయవాడ వరదల్లో చిక్కుకుని సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక వ్యాపార సంస్థ శ్రీ గణేష్ కిరాణా (కుప్పాల బ్రదర్స్) కుప్పాల వీర వెంకట సత్యనారాయణ (శ్రీను),కుప్పాల రామకృష్ణ, కుప్పాల వేంకటేశ్వర రావు (బుజ్జి), అమలాపురం మండలం జనుపల్లి గ్రామం వారు అండగా నిలబడి సి ఎం సహాయ నిదికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్ కు 50వేల రూపాయల చెక్ ను అందచేసారు. సి ఎం సహాయ నిదికి మానవత్వం తో ఆర్థిక సాయం చేసినందుకు గణేష్ కిరాణా ఏజమాన్యాన్ని మరియు విశ్వం వాయిస్ దిన పత్రిక ఏజమన్యాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు. కుప్పాల బ్రదర్స్ లో ఒకరైన వెంకటేష్ విశ్వం వాయిస్ దిన పత్రికలో రిపోర్టర్ గా పని చేస్తూ వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు విశ్వం వాయిస్ చైర్మన్ సునీల్ కుమార్ మన సంస్థ తరుపున వరద బాధితులకు మనమందరం అండగా నిలవాలని కోరారు వరద బాధితులకు సాయం చేయటానికి ముందుకు వచ్చిన విశ్వం వాయిస్ రిపోర్టర్ వెంకటేష్ కి విశ్వం వాయిస్ సంస్థ ఛైర్మన్ ఖండవల్లి సునీల్ కుమార్ అభినందనలు తెలియజేసారు

## ఘనంగా జనసేన మండల నాయకుడు నగేష్ పుట్టినరోజు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండపూడి గ్రామానికి చెందిన జనసేన మండల నాయకుడు నగేష్ పుట్టినరోజు వేడుకలు జనసేనకు చెందిన యువత ఘనంగా జరిగించారు. ఈ కార్యక్రమంలో జనసేనకు చెందిన విజయ్, మహేష్, నాగేంద్ర, రాజు, పృథ్వి, నాగేశ్వరరావు, అన్వేష్, లక్ష్మణ్, బాబి, కృష్ణం రాజు, శ్రీను, బాబు, మరియు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

**ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు సతీష్ బాబు**



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని కూర్చుని ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిస్కారం ఉంటుందని స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు కన్నూరి సతీష్ బాబు అన్నారు. ఈ రోజు ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు యువత తొందర పాటు నిర్ణయాలు చేస్తూ అనాలోచనగా ఉంటున్నారని కావున వారికి అవగాహన పెంచదానికి ఫౌండేషన్ పనిచేస్తునందని అయన అన్నారు. కావున యువత చదువుతో పాటు మానసికంగా అభివృద్ధి పొందాలని తెలియజేసారు. ఇదా సామ్యూల్ రెడ్డి ఒక వ్యక్తి తన జీవితంలో ఎదురయ్యిన ఒక సంఘటన నేడు ఒక ఫౌండేషన్ గా అవతరించిందని అయన తెలిపారు.

## అక్రమ రేషన్ బియ్యంపై విజిలెన్స్ దాడులు



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వీరవరం గ్రామంలో అక్రమ పిడిఎస్ బియ్యం నిల్వలపై విజిలెన్స్ అధికారులకు కి సమాచారం రావడంతో మంగళవారం దాడులు జరిపారు.ఈ దాడులలో అక్రమ రేషన్ బియ్యం 2,077 కేజీలు నిల్వ ఉన్నట్లు గమనించారు. దాంతో పాటుగా ఈ రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన ఏపీ 05 టి ఎమ్ 0397 టాటా ఏసి వాహనం,ఎటువంటి అనుమతులు లేకుండా వినియోగిస్తున్న ఒక కాటాను సీజ్ చేసి ఈ అక్రమ రేషన్ బియ్యం యాజమానులు పసలపూడి గంగరాజు, పాబోలు గణపతి లపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ టి.నాగ వెంకట రాజు తెలిపారు.ఈ దాడులలో డిప్యూటీ తాసిల్దార్ నాగలక్ష్మి, విజిలెన్స్ కానిస్టేబుల్ శివ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ విద్యార్థులకు వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాం

- ఐపీఏ చైర్మన్ టీవీ నారాయణ..
- ఘనంగా అంతర్జాతీయ ఫార్మసీ దినోత్సవం





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని మధురపూడి వికాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కాలేజీలో విద్యనభ్యసించిన బి ఫార్మసీ మరియు ఎంఫార్మసీ విద్యార్థులకు వందశాతం ఉద్యోగం కల్పించడం చాలా సంతోషంగా ఉందని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తన్నీరు వెంకట నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం ఐపీఎస్ చైర్మన్ వెంకటనారాయణ అధ్యక్షతన ఏడోవ అంతర్జాతీయ ఫార్మసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, డాక్టర్ వడ్లమూరి ఎస్ వి రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రొవిజినల్ సర్టిఫికెట్లను వారి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు తమ సేవలను సమాజానికి ఉపయోగపడేటట్లు చూడాలన్నారు. డాక్టర్ వడ్లమూరి మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో పాటు విద్యను ఏ విధంగా అభ్యసించాలి ఉన్నత శిఖరాలు ఏ విధంగా అధిరోదించాలి అన్న విషయంపై అవగాహన కల్పించారు. అనంతరం చైర్మన్ వెంకట నారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది బి ఫార్మసీ మరియు ఎంఫార్మసీ 130 మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగా 95 మందికి ఉపాధి కల్పించామని మిగిలిన విద్యార్థులు యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా పీజీ నిమిత్తం వెళుతున్నారన్నారు. పేస్ సొసైటీ ద్వారా ప్రతి ఏటా ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులను గుర్తించి వారికి స్కాలర్షిప్ ద్వారా విద్యను అందిస్తున్నామన్నారు. 2024 విద్యా సంవత్సరంగాను అంతర్జాతీయంగా ప్రథమ,ద్వితీయ ర్యాంకులు తమసంస్థ సాధించడం గర్వకారంగా ఉందన్నారు. శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు గజమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి సుమలత, వైస్ ప్రిన్సిపల్ ఎస్ మురళీధర్, ప్రొఫెసర్ డిబి మధుహారిక, సెక్రెటరీ డాక్టర్ టీ భరత్ వికాస్, డాక్టర్ బి లక్ష్మి, బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకోరుమిల్లిలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం



**కపిలేశ్వరపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలం చిన్న కోరుమిల్లి గ్రామంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు.సీతారామ కాపు కళ్యాణ మండపంలో బులుసు కనకదుర్గా, వెంకట సత్య సుబ్రమణ్యశర్మ జ్ఞాపకార్ధం ఈ శిబిరం నిర్వహించారు. వారి కుటుంబం సంయుక్త ఆద్వర్యంలో చెన్నై శంకర నేత్రాలయ కంటి వైద్యశాల సౌజన్యం తో ఏర్పాటుచేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని వేగుళ్ళ జోగేశ్వరరావు, మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణతో కలసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం కుమార్తె విజయ, అల్లుడు మెహర్ చాంద్ లంక కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్ణయం అభినందనీయమన్నారు. ఇప్పుడున్న రోజుల్లో చాలా మంది కంటి సమస్యలతో భాదపడుతున్నారన్నారు. సామన్య ప్రజలు చెన్నై వెళ్ళి వైద్యం చేయించుకోవాలంటే ఆర్ధికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. చిన్న గ్రామంలో ఇటువంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి కార్పోరేట్ స్థాయి కంటి వైద్యాన్ని తొమ్మిది రోజుల పాటు ఉచితంగా అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో ఆరు రోజుల పాటు టెస్ట్లు, చివరి మూడు రోజులు ఆపరేషన్లు నిర్వహిస్తారన్నారు. కంటి సమస్యలతో భాదపడుతున్న వారు ఈ వైద్య శిబిరంలో పూర్తి ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చునన్నారు. సీనియర్ డాక్టర్లచే కంటికి సంభందించిన శస్త్ర చికిత్సలు మొబైల్ ఆపరేషన్ వెహికల్ లోనే నిర్వహించనున్నారని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ, లీలా కృష్ణ లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, సుంకర బుజ్జి, కొండిశెట్టి నాగేశ్వరరావు, మోటుపల్లి బాపిరాజు, భద్రం, టి.నాగరాజు, సుంకర మణికంఠ, తదితర్లు పాల్గొన్నారు.

## వరద ప్రభావం కాకినాడ నగరానికి లేకుండా చర్యలు చేపట్టాలి

- అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** గాడేరు, బిక్కవోలు డ్రెయినులు, కాలువలకు వరద పోటేత్తుతున్న నేపథ్యంలో కాకినాడ నగరానికి ఎటువంటి వరద ముప్పు లేకుండా చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు మేరకు విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల నందు గత 8 రోజులుగా విజయవాడ ముస్తఫా రోడ్ రాజీవ్ నగర్ నందు వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు అందించు సహాయ సహకారాలపై సమీక్షిస్తున్న కొండబాబు మంగళవారం జిల్లా కలెక్టర్ గారు మరియు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గాడేరు, బిక్కవోలు డ్రైన్లు, కాలువల నుండి వచ్చే వరద ప్రభావం కాకినాడ నగరంలో 41, 43, 24, 25, 26, 37, డివిజన్లకు వరద ముంపు వాటల్లే ప్రమాదం ఉన్నదని, వరద ప్రభావం కాకినాడ నగరంలోకి రాకుండా మళ్లించడానికి జల వనరుల శాఖ మరియు నగరపాలక సంస్థ అధికారులు సమన్వయం చేసుకొని అత్యవసర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సామర్లకోట కెనాల్ రోడ్డు, ప్రతాప్ నగర్ వార్ఫ్ రోడ్డు, పరదేశమ్మ పేట నరసింహా రోడ్, రిక్షాల పేట, పద్మనాభ నగర్ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## అప్రమత్తంగా ఉండండి..

- ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమైన కమిషనర్ భావన



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** వరదనీటి ఉధృతిని అంచనా వేస్తూ.. ఇంజినీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. భారీ వర్షాలతో గాడేరు, బిక్కవోలు డ్రెయిన్లు, కాలువల్లో వరద నీరు పోటెత్తే సూచనలు ఉన్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరదనీటి ప్రవాహన్ని కమిషనర్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. నగరానికి అనుసంధానంగా సర్పవరం భావన్నారాయణ స్వామి గుడి వద్ద, జనచైతన్య నగర్ బ్రిడ్జి, ప్రతాప్నగర్ గాడేరు డ్రెయిన్ పాయింట్లతో పాటు తూర్పు ఏలేరు డ్రెయిన్, బిక్కవోలు డ్రెయిన్లను పరిశీలించారు. వరదనీటి ప్రభావం కాకినాడ నగరానికి లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. డ్రెయిన్లలో వరదనీటిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కమిషనర్ వెంట ఎస్ఈ సత్యకుమారి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్ తదితర అధికారులు ఉన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎంపిడిఓ కృష్ణ మోహన్**





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో జారీ చేసిన సూచనలు మేరకు మంగళవారం బోడసకుర్రు పల్లిపాలెం వెళ్లి అక్కడ గోదావరి వరదల వల్ల ముంపు కు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతంలో మత్స్య కార కుటుంబాల వారికి, బ్రిడ్జి క్రింద తాత్కాలికంగా గుడిసెలు లో ఉంటున్న చెంచు కుటుంబాల వారికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, స్థానిక సిబ్బంది సూచనలు పాటిస్తూ ఏ సమయంలో అయినా పునరావాస కేంద్రం కు వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని నచ్చ చెప్పడం జరిగింది. వాళ్ల ముఖ్యమైన సర్టిఫికెట్ లు, ఆధార్, రేషన్ కార్డు వంటివి ఒక ఫైల్ లో భద్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగిందన్నారు. మత్స్యకారుల వేటకు వెళ్లరాదని హెచ్చరించడం జరిగిందని వినాయక నిమజ్జనం కు గోదావరిలో సురక్షిత ప్రదేశం గుర్తించాలని , వరద హెచ్చరికలు మేరకు స్థానిక సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షిత ప్రాంతం కు తరలించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అదేశించడమైనదని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శి దుర్గా శ్రీను, స్థానికులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దేలా బాధ్యతాయుతంగా విద్యార్థులు ముందడుగు వేయాలి

- నేడు బాలలే రేపటి పౌరులు



**కొత్తపేట రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక నారాయణ స్కూల్లోప్రిన్సిపల్ రమణబాబు అధ్యక్షతన క్యాబినెట్ ఇన్వెస్టిట్యూట్ సెర్మని వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంటి ,విశిష్ట అతిథిగా నారాయణ విద్యా సంస్థల ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన విద్యార్థులను అతిథులు బ్యాడ్జీలుతో సత్కరించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి చంటి మాట్లాడుతూ చిన్న వయసునుండే నాయకత్వం నైపుణ్యాలతో సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దేలా బాధ్యతాయుతంగా విద్యార్థులు ముందడుగు వేయాలని నేడు బాలలే రేపటిపౌరులు అని తెలియజేశారు.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ్ అప్పారెడ్డి ,ఏవో వెంకట్ రెడ్డి,ఆర్ఎస్టీ రాధాకృష్ణ,సోమన్న, శైలజ ,దేవి ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నందివాడవారివీధిలో గణపతికి ప్రత్యేక పూజలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 23 వ వార్డు నందివాడ వారివీధిలో వజ్రగణపతి ఆలయం వద్ద శ్రీలక్ష్మిగణపతి నవరాత్రి మహెూత్సవాలు,శ్రీ సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ 23 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం పలువురు దంపతులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కంకటాల మురళీ రాజేంద్రకుమార్ రజని, బత్తుల శ్రీనివాస్, కుమారి దంపతులు పూజలో పాల్గొన్నారు.స్వామివారిని సిసిసి చానెల్ ఎండి పంతంకొండలరావు దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మార్కండేశ్వర స్వామి భజనమండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం జరిగింది. ఆలయ నిత్య పురోహితులు ముదుగంటి స్వామినాథం(బుజ్జి)ఆధ్వర్యంలో స్వామివారికి ఏకాదశ హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు చందాసత్రం మాజీ చైర్మన్,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, పొత్తూరు యతిరాజ్ సంపత్ కుమార్, సిరిదే ధన వెంకటేశ్వరరావు,కనమర్లపూడి చంద్రకాంత్, మారడుగుల సుబ్బయ్య, పేరూరి మహేంద్రనాథ్, వానపల్లి మురళీకృష్ణ, నంబూరి కృష్ణ చైతన్య,సోమిశెట్టి భీమేశ్వర రావు, జ్యోతిరామ్ విఠల్ మోరే తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ప్రజారోగ్య రక్షణకు చర్యలు

### ఎంపిడిఓ కృష్ణ మోహన్





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు కు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన గ్రామాల్లో ప్రజారోగ్యం కు ఎటువంటి సమస్యలు లేకుండా నీరు నిలువ లేకుండా చూడాలని, దోమల మందు పిచికారీ, ఫాగ్గింగ్, నిత్యం త్రాగునీరు క్లోరినేషన్, ఫీవర్ సర్వే నిర్వహణ వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఈఓ ఆర్డీ సత్యనారయణ, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, సత్యనారయణ, రామచంద్ర మూర్తి, జ్యోతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం

## వాడపల్లి దేవస్థానమునకు రెండు బస్సులు ఏర్పాటు



**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయపురం మండలంలో వేం చేసియున్న శ్రీ స్వామివారి సన్నిధికి భక్తులు సౌకర్యార్థం ఉచిత బస్సు సౌకర్యములు ఏర్పాటు చేయుటకు శాసనసభ్యులు బండారు సత్యానంద రావు ఆదేశముల మేరకు ఉప కమిషనర్ వారు ఆత్రేయపురం మండలము గ్రామస్తులు ముదునూరి వెంకటరాజు కరుటూరి నరసింహారావు కాయల జగన్నాధం యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఈ విశ్వేశ్వరరావు స్పందిస్తూ ఈ దేవస్థానమునకు రెండు బస్సులు ఏర్పాటు చేయుటకు వారి సమ్మతిని తెలియజేసినారు శ్రీ స్వామివారి దేవాలయంకి వచ్చిన భక్తులకు ఉచిత వాహన సౌకర్యములు రెండు బస్సులు ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగినది అని తెలియజేశారు.

### వరద బాధితులకు రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘాల

## సమైక్య రూ.3 కోట్ల ఆర్థికసాయం

### - సీఎం చంద్రబాబుకు అందచేసిన రాష్ట్ర అధ్యక్షుడు కూనపురెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘాల సమైక్య రూ.3 కోట్ల ఆర్థికసహాయం అందచేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘాల సమైక్య అధ్యక్షుడు కూనపరెడ్డి ఎస్.వి. రామారావు ఈ మొత్తాన్ని సీఎం సహాయనిధికి అందచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 29,600 రేషన్ షాపుల డీలర్లు ఒక్కో షాపునకు వెయ్యి రూపాయలు చొప్పున వరద సహాయనిధికి సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు కూనపురెడ్డి ఎస్.వి. రామారావు,ప్రధాన కార్యదర్శి ఎం.వి.వి. గిరిజారావు, కార్యదర్శి శంకరరావు, ఉపాధ్యక్షుడు వి.అంజయ్య, కార్యదర్శి ఎస్.నాగార్జున, కార్యవర్గ సభ్యుడు రాజు పాల్గొన్నారు.

### బట్టు దైవ కృపకు

## ధైర్యం చెప్పిన బత్తుల వెంకటలక్ష్మి

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామానికి చెందిన బట్టు దేవకృప ఇటీవల కాలంలో పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయం జనసేన నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి నాయకులు ద్వారా తెలుసుకొని ఆమెను పరామర్శించి ధరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కత్తిపూడి - కాకినాడ మధ్య రాకపోకలు బంద్...!





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రము ఏలేశ్వరం లోని ఏలేరు జలాశయం నుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పిఠాపురం, గొల్లప్రోలు జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో శంఖవరం మండలం కత్తిపూడి - కాకినాడకు మధ్య రాక పోకలను ప్రభుత్వం నిలిపివేసింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారి -216 పైకి ఏలేరు జలాశయం నుండి భారీగా వరద నీరు ప్రవహిస్తూ ఉన్నందున కాకినాడ నుండి కత్తిపూడి, వైజాగ్ ప్రాంతాలకు వెళ్ళు వాహనాలను అచ్చంపేట కూడలి నుంచి తిమ్మాపురం వై జంక్షన్, లైట్ హౌస్ జంక్షన్ వద్ద నుండి సామర్లకోట మీదగా జాతీయ రహదారి16 వైపునకు ప్రజా రవాణాను మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి మళ్ళించారు. అచ్చంపేట కూడలి నుండి కత్తిపూడి జంక్షన్ వైపు వెళ్ళు భారీ వాహనాలను, కార్లను ద్విచక్ర వాహనాలను గొల్లప్రోలు టోల్ ప్లాజా వైపునకు అనుమతించడం లేదు. వాకలపూడి లైట్ హౌస్ జంక్షన్ నుండి పిఠాపురం మీదుగా తుని, వైజాగ్ వెళ్ళు వాహనాలను సామర్లకోట మీదగా ప్రత్తిపాడు జాతీయ రహదారి వైపునకు రవాణాను మళ్ళించారు. తిమ్మాపురం వై జంక్షన్ నుండి పిఠాపురం మీదుగా తుని, వైజాగ్ వెళ్ళు వాహనాలను సామర్లకోట మీదుగా మళ్ళించారు. కత్తిపూడి నుండి కాకినాడ వైపు నకు వెళ్ళు వాహనాలను కత్తిపూడి, జగ్గంపేట, రాజానగరం, సామర్లకోట మీదుగా కాకినాడకు మళ్ళించారు. ఏలేరు జలాశయం నుండి భారీగా వరద నీరు జాతీయ రహదారి -216 పైకి ప్రవహించు చున్నందు వలన వాహనదారులు, ప్రయాణీకుల యోగ క్షేమాలు, సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకొని కాకినాడ జిల్లా పోలీస్ యంత్రాంగం చేపట్టిన ఈ రవాణా మళ్లింపునకు అందరు పౌరులు సహకరించాలని జిల్లా పోలీసు యంత్రాంగం ఓ ప్రకటనలో కోరింది.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

### - విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు తెలిపిన పాలమడుగు గ్రామస్తులు





**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని పాలమడుగు గ్రామంలో గత నెల రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు విరిగిపడి పాలమడుగు గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క వర్షం మరోపక్క విద్యుత్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధు ఈ విషయాన్ని విద్యుత్ శాఖ జేఈఈ రాజ్ కపూర్ కు తెలియజేయగా యుద్ధ ప్రతిపాదికన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి పాలమడుగు గ్రామస్తులకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా పాలమడుగు గ్రామస్తులు ఎటపాక మండల విద్యుత్ శాఖ జెఈ రాజ్ కపూర్ కు , లైన్ మెన్ నాగేశ్వరావు, విద్యుత్ సిబ్బంది నాగరాజు, అనిల్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మిడియం సురేష్ , వార్డ్ మెంబర్ పరిశిక రాంబాబు, నాగేశ్వరరావు, రాము, ప్రసాద్ తదితర గ్రామస్తులు ఉన్నారు.

### తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన

# భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిగతా దేశాల క్రీడాకారులతో తలపడి భారతదేశానికి బంగారు పతకం సాధించారు. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీలలో క్రీడాకారుడు వంశీ పాల్గొనుటకు ఖర్చులకు గాను రూ.2 లక్షలు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించాల్సి ఉంది. ఇటీవల మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీలలో పేద క్రీడాకారుడు వంశీ పాల్గొనుటకు రూ.2 లక్షల 50 వేలు అవసరం కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ , ఎన్నో వ్యయ ప్రయాసలతో సమకూర్చి పవర్ లిఫ్టింగ్ పోటీలకు పంపించారు. ఈసారి సౌత్ ఆఫ్రికా లో జరిగే పోటీల కోసం అవసరమయ్యే రూ.2 లక్షలు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవిని కలిసి అభ్యర్థించినట్టు అసోసియేషన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) , మోడెం వంశీ (ఇంటర్నేషనల్ పవర్‌లిఫ్టర్) తదితరులు పాల్గొన్నారు.

### ఏపీఎస్ఈబీ ఇంజనీరింగ్ అసోసియేషన్లు

# ఒకరోజు వేతనం వరద బాధితులకు సహాయం

### - ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి రూ 3.47 కోట్లు విరాళంగా అందజేత



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడలో వరదల సందర్భంగా, ఏపీఎస్ఈబీ ఇంజనీర్స్ అసోసియేషన్ మరియు ఏపీఎస్ఈబీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఒక రోజు వేతనానికి సమానమైన 3.47 కోట్ల రూపాయలను విరాళంగా అందించాయి. ఈ సహకారం వరద సహాయక చర్యలకు మద్దతునిచ్చే లక్ష్యంతో ఉంది.సహాయం అందజేయడానికి రెండు సంఘాలకు చెందిన ముఖ్య ప్రతినిధులు హాజరయ్యారు. ఏపీఎస్ఈబీ ఇంజనీర్స్ అసోసియేషన్ తరపున దాని అధ్యక్షుడు నక్కపల్లి శామ్యూల్, సెక్రటరీ జనరల్ నాగప్రసాద్ మరియు అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట రామారావు పాల్గొన్నారు. ఏపీఎస్ఈబీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నుండి, అధ్యక్షుడు సునీల్ దత్, సెక్రటరీ జనరల్ ఎస్ ప్రతాప్ మరియు అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్ మరియు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ చేకూరి కీర్తి కూడా హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి తమ మద్దతును అందించారు.

# వంగలపూడి పిహెచ్‌సిలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామంలో మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది. వర్షాలు విస్తారంగా పడుతున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి వైద్యాధికారి తెలియజేశారు. డెంగ్యూ మలేరియా విష జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఇంటి పరిసరాల్లో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని తెలియజేశారు.ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్. రాజు, ఎం ఎల్ హెచ్ పి చంద్రశేఖర్, ఏఎన్ఎం స్వప్న ఆశాలు లక్ష్మీ ,జ్యోతి, లక్ష్మీ కుమారి తదితరు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

### వరద బాధితులకు ఇందుపల్లి గ్రామస్తులు

# ఆర్థిక సాయం అందజేత

**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల రాష్ట్రంలో విజయవాడ తదితర ప్రాంతాలలో భారీ వర్షాలు వరదలు మూలంగా ముంపు బారిన పడిన బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇందుపల్లి గ్రామానికి చెందిన ఆకెళ్ళ నారాయణ మూర్తి నేతృత్వంలో విరాళాలు సేకరించారు.ప్రతి చోట్ల ప్రజా సేవలో ముందుండే శ్రీ విధ సేవా సంస్థ తన వంతు సాయంగా కొంత విరాళం అందించింది. సేకరించిన విరాళాలును మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రవిరాల మహేష్ కుమార్ కు 15,000.00 చెక్కును శ్రీ విధ సేవా సంస్థసంస్థ చైర్మన్ పొలమూరి ప్రసాదరావు అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు ఇందుపల్లి గ్రామ ప్రజలు తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోనాగిరెడ్డి తాతాజీ , అడపా కృష్ణమూర్తి(సిద్ద), వుర్రింక రాఘవయ్య (రాజేష్), దాశం బాలకృష్ణ, బండి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## ఏలేరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేరు జలాశయం నుంచి విడుదల చేస్తున్న నీటి ప్రవాహం ఈ రాత్రికి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్ శన్మోహన్ సగిలి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం 24.11 టిఎంసిలు కాగా ప్రస్తుతం 23.23 టీఎంసీలు రిజర్వాయర్లో ఉందని, పై నుండి 46,405 క్యూసెక్కుల నీరు రాగా 25,275 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని తద్వారా పల్లపు ప్రాంతాల్లోకి నీరు ప్రవహించే అవకాశం ఉన్నందున ముందుగా ప్రజలు అప్రమత్తంగా ఉండి పునరావస కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే సంబంధిత తాసిల్దార్లకు సమాచారం అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

## ప్రభుత్వ భూమిపై ప్రజలు వాదోపవాద వివాదం



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం సామంతకురు గ్రామంలో సుమారు ఎకరం ప్రభుత్వభూమి ఉంది గతంలో పక్క రైతు ఆ భూమిలో మొక్కలు నాటారు. తర్వాత గ్రామ ప్రజలు ఒక్కక్కరుగా మొక్కలు నాటారు, అయితే ప్రభుత్వ భూములో వేసిన మొక్కలను నాలుగు సంవత్సరాల క్రితం వేసిన మొక్కలను తొలగించాలని భూస్వామికీ చెందిన రైతు గ్రామ ప్రజల్ని ఒత్తిడి చేస్తున్నాడు, అయితే ప్రభుత్వ భూములో వేసిన మొక్కలను తొలగించడం కుదరదని గ్రామ ప్రజలు చెప్పున్నారు.ఈ విషయం పై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేసి చూడాలి వలసి ఉంది.

### ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను అభినందించిన

## వ్యవసాయ శాఖ మంత్రి కింజవరపు అచ్చం నాయుడు



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ వరద ప్రభాత ప్రాంతాల్లో రెండు రోజులుగా గిడ్డిసత్యనారాయణ తన సేవలను వినియోగిస్తున్నారు డ్రైనేజీ. శానిటేషన్. పనుల గురించి. ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా బాధితులకు కావలసింది నిత్యవసర సరుకులు అందజేస్తున్నామని. వరద బాధితులకు కావలసిన మౌలిక సదుపాయాలు. బాధితులు పడుతున్న ఇబ్బందులు మంత్రికి వివరించారు. మీ సొంత డబ్బులతో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపించడమే కాకుండా దగ్గరుండి అందరికీ అందించినందుకు గాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజవరపు అచ్చం నాయుడు మాట్లాడుతూ మీరు చేస్తున్న సేవ ఈ బాధితులు మర్చిపోరు అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేని అభినందించారు ఈ సందర్భంగాపి గన్నవరం నియోజకవర్గంలో వరి కొబ్బరి రైతుల సమస్యలపై మంత్రికి గిడ్డి సత్యనారాయణ వివరించారు





## చైత్ర ఆచార్ పూల్‌సైడ్ స్నాప్

విజయంపై మిస్సవలేని రైడింగ్ చైత్ర ఇప్పుడు తన అభిమానులతో తన ఉత్సాహాన్ని మరియు నిరీక్షణను పంచుకుంటూ మరో చిత్రానికి ఆసక్తిగా సిద్ధమవుతోంది. మునుపటి తదుపరి చైత్ర జె ఆచార్ కన్నడ చలనచిత్ర పరిశ్రమలో చెప్పుకోదగ్గ వ్యక్తి, ఆమె బహుముఖ నటనా నైపుణ్యంతో వేగంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. త్వరలో థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉన్న మూడు కంటే ఎక్కువ చిత్రాలకు సంతకం చేసిన ఆమె ఈ సంవత్సరం అద్భుతమైన ప్రయాణంలో ఉంది. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఆమె సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ "బ్లింక్"లో నటించింది, ఇది విమర్శకులు మరియు ప్రేక్షకుల నుండి సానుకూల అభిప్రాయాన్ని పొందింది. ఆ విజయంపై సవారీ చేస్తున్న చైత్ర ఇప్పుడు తన ఉత్సాహాన్ని, నిరీక్షణను అభిమానులతో పంచుకుంటూ మరో చిత్రానికి సిద్ధమవుతోంది. ప్రతిభకు నిజమైన పవర్‌హౌస్, చైత్ర ఆచార్ ప్రేక్షకులపై గణనీయమైన ముద్ర వేసింది. ఆమె ప్రస్తుతం రాజు మురుగన్ యొక్క రాబోయే చిత్రం కోసం చిత్రీకరిస్తోంది మరియు సిద్ధార్థ్ యొక్క 40 వ చిత్రంతో తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. శ్రీ గణేష్ దర్శకత్వం వహించారు మరియు శాంతి టాకీస్ నిర్మించారు, ఈ చిత్రంలో ప్రముఖ నటులు శరత్ కుమార్ మరియు దేవయాని వంటి మంచి తారాగణం ఉంది.

సినీ వాయిస్ CINEMA

## గోపిచంద్‌తో మల్టీస్టారర్?



సినిమా చూపిస్త మామా, నేను లోకల్, హలో గురు ప్రేమకోసమే రా, ధమాకా సినిమాలతో వరుస కమర్షియల్ సక్సెస్ లు అందుకున్న దర్శకుడు త్రినాథ్ రావు నక్కిన. టాలీవుడ్ లో కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ చిత్రాలకు ఆయన కేరాఫ్ అడ్రస్ గా ఉన్నారు. రైటర్ ప్రసన్నకుమార్, త్రినాథ్ రావు నక్కిన కాంబినేషన్ ప్రస్తుతం టాలీవుడ్ లో మోస్ట్ సక్సెస్ ఫుల్ గా నడుస్తోంది. ప్రస్తుతం ఈ దర్శకుడు సందీప్ కిషన్ హీరోగా ఓ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రానికి కూడా ప్రసన్నకుమార్ కథ అందించడం విశేషం. ఈ మూవీ షూటింగ్ దశలో ఉన్నట్లు తెలుస్తోంది. స్టార్ హీరోలు అందరూ కూడా ప్రస్తుతం పాన్ ఇండియా కథలపైన దృష్టిపెట్టారు. మేగ్జిమమ్ రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు వారు అవైడ్ చేశారని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో త్రినాథ్ రావు నక్కిన టైర్ 2, హీరోల పైన ఫోకస్ చేశారు. అలాగే ఓ మల్టీస్టారర్ కథపై కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ దర్శకుడు మ్యాచో స్టార్ గోపీచంద్ కి రీసెంట్ గా కథ చెప్పి ఒకే చేయించుకున్నారంట. అందులో మరో హీరో కూడా నటిస్తారని ఒక గాసిప్ వైరల్ అవుతోంది. ప్రసన్నకుమార్ నేతృత్వంలో పూర్తి స్థాయిలో కథ సిద్ధమవుతున్నట్లు సమాచారం. నిర్మాతలైన భగవాన్, పుల్లారావు త్రినాథ్ రావు నక్కినకి గతంలో అడ్వాన్స్ ఇచ్చారంట. గోపీచంద్ డేట్స్ కూడా వారి దగ్గర ఉన్నాయంట. ముందుగా గోపిచంద్ ను లాక్ చేసుకున్న దర్శక నిర్మాతలు మరో హీరో పాత్ర కోసం సెర్చ్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. మంచి యాక్షన్ ఎలిమెంట్స్ తో పాటు ఎంటర్టైనర్ గా కథను రెడీ చేస్తున్నట్లు టాక్.

## మతిపోగొడుతున్న రెబా మోనిక

సామజవరగమన బ్యూటీ.. ఎంత అందంగా ఉందో.. లెక్కల మాస్టర్ సుకుమార్ శిష్యుడు అయిన హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పటికే చివరి దశలో ఉంది.

గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి.. కడుపుబ్బా నవ్వించి సూపర్ హిట్ అయిన సామజవరగమన మూవీ హీరోయిన్ గుర్తుందా? అదేనండీ రెబా మోనిక జాన్. ఆ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ముద్దుగుమ్మ.. తన అందం, అభినయంతో అలరించింది. తెలుగులో స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. ఇప్పుడు ఇక్కడ వరుస అవకాశాలు అందుకుంటోంది అమ్మడు. ప్రస్తుతం సామజవరగమన హీరో శ్రీవిష్ణుతో మరో సినిమా కూడా చేస్తోంది. లెక్కల మాస్టర్ సుకుమార్ శిష్యుడు అయిన హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పటికే చివరి దశలో ఉంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు మరో రెండు తెలుగు చిత్రాల్లో కూడా నటిస్తోంది రెబా మోనికా జాన్. బెంగళూరులోని మలయాళ ఫ్యామిలీకి చెందిన బ్యూటీ.. క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది. ఆ తర్వాత మోడల్ గా కొంత కాలం రాణించింది. పలు బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ పాపులర్ అయింది. అయితే సినిమాల్లోకి వచ్చే ముందు ధాత్రి హెయిర్ ఆయిల్ వంటి పలు యాడ్స్ లో నటించింది. 2016లో జాకోబింటె స్వర్గరాజ్యం మలయాళం ఫ్యామిలీ డ్రామా మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. రత్నన్ ప్రపంచం చిత్రంతో కన్నడలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది. అలా తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వరుస సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు తెలుగులో కూడా మెల్లగా బిజీ అవుతోంది రెబా మోనిక జాన్. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోంది రెబా. ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ కోసం పిక్స్ షేర్ చేస్తుంటోంది. వెకేషన్స్ కు వెళ్తూ అక్కడి పిక్స్ ను పోస్ట్ చేస్తుంటోంది. పొట్టి బట్టలతో పాటు చీరల్లో అందాలు ఆరబోస్తుంటోంది.



## విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని నిరసన

**కార్మిక సంఘాల ఐక్యవేదిక రాస్తారోకో భగ్నం కు పోలీసుల యత్నం.. నాయకుల ఈడ్చివేత**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాస్తారోకోపై పోలీసులు జులుం ప్రదర్శించారు. స్థానిక శ్యామల సెంటర్లో సిఐటియు ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు శాంతియుతంగా రాస్తారోకో నిర్వహించారు. తొలుత మానవ హారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందంటూ టుటౌన్ పోలీసులు బలవంతంగా కార్మిక సంఘాల నేతలను పక్కకు తొలగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కార్మిక సంఘాల నేతల పట్ల దురుసుగా ప్రవర్తించారు. ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ సిఐటియు ఉపాధ్యక్షులు టి.అరుణ్ చొక్కా పట్టుకుని పక్కకు నెట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్న తమపై దురుసుగు ప్రవర్తించడం తగదని వారించినా పోలీసులు వెనక్కి తగ్గలేదు. రోడ్డుపై కూర్చుని ఆందోళన చేస్తున్న ప్రజా సంఘాల నాయకులైన టి.తులసి, ఎన్ రాజాలను పోలీసులు బలంగా నెట్టేయడంతో నేలపై పడిపోయారు. ఈ క్రమంలో రాజా చేతికి గాయమైంది. కార్మిక సంఘాల ప్రతినిధులు అడ్డుకోవటంతో పోలీసులు వెనక్కి తగ్గారు. ఓ దశలో సిఐ తీవ్ర ఆగ్రహానికి గురి అయ్యారు. అందరినీ పోలీసు స్టేషన్కు తరలిస్తామంటూ ఊగిపోవటంతో అక్కడి పరిస్థితి బీతావహంగా మారిపోయింది. ప్రజా సమస్యలపై ఆందోళనలు చేసే తమపై పోలీసులు దురుసుగా వ్యవహరించడం తగదంటూ కార్మిక నేతలు వారించటంతో ఎట్టకేలకు పోలీసులు వెనక్కి తగ్గారు. దీంతో కార్మిక సంఘాల నేతలు ఆందోళనను విరమించారు.

**విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు :**

విశాఖ పట్నం ఉక్కు పరిశ్రమను ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోరాడి సాధించుకున్నారని సిఐటియు ఉపాధ్యక్షులు టి.అరుణ్ గుర్తుచేశారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి టి.అరుణ్, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు కె.జోజి మాట్లాడారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరించి కార్పొ రేట్లకు దోచి పెడుతుందని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ నేపథ్యంలో అక్కడ పనిచేస్తున్న కార్మికుల ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో యువత ఉపాధి అవ కాశాలపైనా తీవ్ర ప్రభావం ఉండబోతోందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎం.సుందర్ బాబు, ఎస్.ఎస్.మూర్తి, నర్సింహా మూర్తి, తులసి,బేబీ రాణి, మాణిక్యంబ, అన్నపూర్ణ, సోమేశ్వరావు, రామకృష్ణ, మురళి, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, నాయకులు సుబ్రహ్మణ్యం, పోలిన వెంకటేశ్వరావు, రాజా,రాంబాబు తదితరులు పాల్గున్నారు.

## విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని ధర్నా

**కూటమి నేతలు కేంద్రంపై ఒత్తిడితెచ్చి విశాఖఉక్కు ప్రేవేటికరణ ఆపాలని డిమాండ్**

**దొడ్డిదారి ప్రేవేటికరణ ప్రయత్నాలు మోడీ ప్రభుత్వం ఆపాలని నినాదాలు**



**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవా లని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ మాట్లాడుతూ, 9వేల కోట్ల పెట్టుబడికి 58 వేల కోట్ల డివిడెండ్ చెల్లించిన విశాఖ ఉక్కు పరిశ్రమను దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఇందులో భాగంగానే బ్లాస్ట్ ఫర్నేస్ రెండింటిని ఉద్దేశపూర్వకంగా మూసివేశరని, 75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం నుండి 30 లక్షల టన్నులకు స్టీల్ ఉత్పత్తి పడిపోనుందని తెలిపారు. దీంతో అనివార్యంగా నష్టాలలోకి విశాఖఉక్కును నెట్టాలని బీజేపీ మోడీ ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు బలంపై ఆధారపడి నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిచేసి విశాఖఉక్కు ప్రేవేటికరణ ఉపసంహరణ ప్రకటనను కూటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేయించాలని డిమాండ్ చేశారు. సొంత ఘనులు విశాఖఉక్కుకు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో, 64 ఎంపీల రాజీనామాలతో, 32 వేల ఎకరాల రైతుల భూమిని సేకరించి నిర్మించుకున్న విశాఖ ఉక్కును వదులుకోవడానికి రాష్ట్రాల్లో ప్రజలు సిద్ధంగాలేరని, అవసరమైతే మరో అంతిమ పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ కన్వీనర్ టి.రాజా, మెడిశెట్టి వెంకటరమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మద్దతుగా మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు, వై.శ్రీను, శ్రీహరి, సత్యన్నారాయణ, బలరాం, రామిరెడ్డి, దొరబాబు, రాణి, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## రెండోవ ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉంది

**వరద ఉద్రిక్తత పెరగనుంది**

**ముంపు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**భద్రాచలం వద్ద 47.50 అడుగులు నీటి మట్టం**

**గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు పూర్తి చేశాం**

**కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద మంగళవారం సాయంత్రం కు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ సాయంత్రం నాటికి బ్యారేజ్ వద్ద 10 లక్షల క్యూసెక్కుల దాటే అవకాశం గోదావరీ నదికి బుధవారం ఉదయం 12 నుంచి 13 లక్షల క్యూసెక్కుల నీరు చేరే అవకాశం రేపు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు పూర్తి చేశాం వరద ఉధృతి నేపథ్యంలో గణేష్ నిమజ్జనం సాధారణ పౌరులను అనుమతించం ఘాట్ల వద్ద ఉన్న జిల్లా యంత్రాంగం కు విగ్రహాలు అందచెయ్యాలి. వాతావరణ శాఖ హెచ్చరికల గోదావరికి వరద హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు, ముంపు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఈమేరకు ఒక ప్రకటన సందేశం ఇవ్వడం జరిగింది. రెవిన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమై పునరావాస కేంద్రాలను తరలింపు,వరద నీరు చేరే మార్గాలలో హెచ్చరికల జారీ చేసి ప్రజలను అప్రమత్తం చెయ్యాడం జరుగుతోందని తెలిపారు. భద్రాచలం వద్ద 47.50 అడుగులు రెండవ ప్రమాద స్థాయిలో వరద నీరు చేరడంతో దిగువ ప్రాంతానికి గోదావరి జిల్లాలను విడుదల చేస్తున్నారని,ఈ నేపథ్యంలో ధవలేశ్వరం ధవలేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద ప్రస్తుతం 8. 36 లక్షల నీటిని క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. మంగళవారం సాయంత్రానికి 10 లక్షలు చేరుకుని మొదటి ప్రమాదిక హెచ్చరిక జారీ చేయడం జరుగుతుందన్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద రేపు ఉదయానికి 12 నుంచి 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరే అవకాశం ఉన్న దృష్ట్యా రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మత్స్యకారులు ఎవరు గోదావరిలోకి వెళ్లవద్దని, వరద ప్రవాహాన్ని చూసేందుకు సెల్ఫీలు దిగేందుకు ఎవరు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గోదావరి చాలా ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఎవ్వరూ గోదావరిలోకి వెళ్లవద్దని, ముఖ్యంగా పిల్లలు విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారు అధికారులు సూచన పాటించి పునరావాస కేంద్రాలకు తరలిరావాలన్నారు.

**గణేష్ విగ్రహాల నిమజ్జనం :** గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. వరద ఉధృతి నేపథ్యంలో గణేష్ నిమజ్జనం సాధారణ పౌరులను అనుమతించమని, ఆయా ప్రదేశాల్లో ఘాట్ల వద్ద ఉన్న జిల్లా యంత్రాంగం కు విగ్రహాలు అందచెయ్యాలన్నారు. రాజమహేంద్రవరం కొవ్వూరు తాడిపూడి సీతానగరం తదితర ప్రాంతాల్లో గుర్తించిన ఘాట్లో వద్ద విగ్రహాల నిమజ్జనం చెప్పట్టనున్నట్లు తెలిపారు.గోదావరి ఉధృత స్థాయిలో ప్రవహిస్తున్న దృష్ట్యా జిల్లా యంత్రాంగం సూచనలను పాటించాలన్నారు.మొదటి ప్రమాద హెచ్చరిక ను అనుసరించి బోట్ల ను గోదావరిలోకి అనుమతించమని మత్స్యకారులు సహకరించాలన్నారు. దయచేసి చేపల వేటకు కానీ నదిలో పూజలు చేయడానికి చూడడానికి కానీ రావద్దని విజ్ఞప్తి చేయడం జరుగుతోందన్నారు. విపత్తు నిర్వహణ శాఖ,జిల్లా యంత్రాంగం సూచనలను పాటించాలని గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో సందర్శించడం స్నానాలు చేయరాదని కోరుతున్నామన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com